


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 04 జూలై 2021 | సంపుటి : 02 | సంచిక :343 | పేజీలు : 4 | వెల : రూ 3-00


## సమ్మర్ లోనే కేబినెట్ విస్తరణ

గుంటూరు, జూలై 3, (న్యూస్ పల్స్)వైసీపీ మంత్రులు ఇపుడు సరిగ్గా పనిచేయడం లేదు. వారు అన్యమనస్కంగా ఉంటున్నారు. ఎందుకొచ్చిన తంటా. ఎలాగూ ఊడిపోయే పదవి కోసం అంటూ టైమ్ పాస్ చేస్తున్నారు. దాంతో రాగల ప్రమాదాన్ని జగన్ చక్కగానే గుర్తించారు అంటున్నారు. మంత్రులలో నిరాశను పారదోలేందుకు ఆయన కొత్త ప్లాన్ ని రెడీ చేశారు. వారి చెవిన శుభ వార్తను కూడా వేశారు. ప్రస్తుత మంత్రులకు మరో ఆరు నెలల పాటు పదవీకాలం పొడిగింపు ఉంటుదని జగన్ చెప్పేశారు అంటున్నారు. హాయిగా మీ పని మీరు చేసుకోండి. వచ్చే ఏడాది జూన్ వరకూ విస్తరణ ఉండదు అంతే అంటున్నారుట జగన్.నిజానికి మంత్రుల పని తీరు మదింపు చేయాలన్నా కూడా సీఎం జగన్ వల్ల కాని విషయం. ఏపీలో కరోనా రెండు దశలుగా వచ్చింది. దాంతో ఏకంగా తొమ్మిది నెలల పాటు ఏ మంత్రీ కూడా జనంలోకి వెళ్ళలేకపోయారు. తమ శాఖలకు సంబంధించిన పనులను కూడా చూసుకోలేకపోయారు. దాంతో జగన్ వద్ద ఇదే విషయాన్ని చనువు ఎక్కువ ఉన్న ఒకరిద్దరు మంత్రులు ప్రస్తావించారు అంటున్నారు. దానికి జగన్ కూడా ఏకీభవించారట. అవును నిజమే. కరోనా వల్ల విలువైన కాలం పోయింది కాబట్టి మరో ఆరు నెలల పాటు కొనసాగింపు ఇస్తున్నామని జగన్ వరమే ప్రసాదించారుట. దీంతో మంత్రులలో సరికొత్త ఆనందం వెల్లి విరుస్తోంది అంటున్నారు .జగన్ పాలనకు వచ్చే ఏడాది మే 30కి మూడేళ్ళు పూర్తి అవుతాయి. దాంతో పాటే ఎన్నికలకు కూడా గడువు దగ్గరపడుతుంది. అంటే మెజారిటీ పాలన ముగిసి మరోసారి ప్రజాతీర్పు కోరేందుకు రంగం సిద్ధమవుతుంది అన్న మాట. దాంతో ఎన్నికల మంత్రి వర్గాన్ని నిర్మించుకునేందుకు జగన్ ఆ అవకాశాన్ని వాడుకుంటారు అంటున్నారు. ఇపుడు జగన్ మంత్రులకు మరో ఆరు నెలల పాటు గడువు ఇచ్చినందువల్ల రేపటి రోజున ఎవరినీ తీసేసినా వారు మాట్లాడకూడదు. ఎందుకంటే ముందే వరం పొందిన మంత్రులు జగన్ నిర్ణయానికి తప్పనిసరిగా సహకరించాల్సిఉంటుంది. మరో వైపు చూస్తే సీనియర్ మంత్రుల విషయంలో కూడా కత్తి వేలాడుతుందని అంటున్నారు.సీనియర్లు అయినంతమాత్రాన కొనసాగించాలని ఎక్కడా లేదని జగన్ భావిస్తున్నారుట. తాను చెప్పిన ప్రకారం పూర్తి స్థాయిలో కొత్త మంత్రులే ఉండాలని జగన్ అనుకుంటున్నారుట. అదే విధంగా వారంతా మరింత సమర్ధులుగా ఉంటూ ఎన్నికలలో పార్టీని తిరిగి గెలిపించే సత్తా కలిగి ఉండాలని జగన్ అర్హతలు నిర్ణయిస్తున్నారు. ఇవన్నీ పక్కన పెడితే మంత్రివర్గ విస్తరణ అన్నది ఒక విధంగా జగన్ కి కూడా తలనొప్పిగా ఉందిట. ఈ మంత్రుల తీసివేత, కూడికలతో అసమ్మతి తలెత్తితే దాన్ని సర్దుబాటు చేయడం కూడా కష్టమే అని భావించే మరో ఆరు నెలలు వాయిదా వేసుకున్నారని అంటున్నారు. ఏదైతేనేం మంత్రులకు ఇది శుభవార్తగానే చూడాలిపుడు.

## ఆ నిర్ణయం ఓ మైలురాయి: మోదీ



దిల్లీ: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈలు) విభాగంలోకి రిటైల్, టోకు వాణిజ్యాన్ని చేర్చడాన్ని ఓ మైలురాయిగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. చిరు వ్యాపారులకు ప్రోత్సాహం లభించడంతో పాటు పలు ప్రయోజనాలు అందనున్నాయన్నారు. ‘‘రిటైల్, టోకు వాణిజ్యాన్ని ఎంఎస్‌ఎంఈలో భాగం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఓ మైలురాయిగా నిలవనుంది. దీంతో మన వ్యాపారులకు ఆర్థిక వనరులు సులభంగా సమకూరనున్నాయి. వారి వ్యాపారాలకు ఊతమిచ్చేలా ఇతర ప్రయోజనాలు కూడా అందనున్నాయి. మన వ్యాపారులు సాధికారిత సాధించేలా చేయడానికి మేం కట్టుబడి ఉన్నాం’’ అని మోదీ ట్వీట్ చేశారు.సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈలు) విభాగంలోకి రిటైల్, టోకు వాణిజ్యాన్ని చేరుస్తున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శుక్రవారం ప్రకటించారు. దీంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం.. ఈ వ్యాపారాలకూ ప్రాధాన్య రంగ రుణాలు లభిస్తాయని వెల్లడించారు. ఎంఎస్‌ఎంఈల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆర్థికాభివృద్ధిలో వీటిని భాగం చేయనున్నట్లు మంత్రి ట్వీట్ చేశారు. సవరించిన మార్గదర్శకాలతో 2.5 కోట్ల మంది రిటైల్, టోకు వర్తకులకు లబ్ధి చేకూరనుంది. ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు కావడానికి కూడా దోహదపడనుంది. ప్రాధాన్య రంగం కింద బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి వ్యాపారులు కూడా రుణాలు పొందడానికి తాజా నిర్ణయం సహాయపడుతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా ట్రేడర్స్ (కాయిట్) పేర్కొంది. ఎంఎస్‌ఎంఈలకు అందిస్తున్న పలు ప్రభుత్వ పథకాలను కూడా వర్తకులు పొందే సౌలభ్యం ఉందని వివరించింది.

## బాబు ప్రయత్నాలు మామూలుగా లేవుగా?

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఇప్పుడు నేతలను యాక్టివ్ చేయడం ఇబ్బందికరంగా మారింది. మరో మూడేళ్ల పాటు వైసీపీ అధికారంలో ఉండనుంది. ఈ మూడేళ్ల పాటు అధికార పార్టీ తో యుద్ధం చేయాలని చంద్రబాబు పిలుపు నిస్తున్నారు. కానీ నేతలు మాత్రం తమ వల్ల కాదని చేతులెత్తేస్తున్నారు. మూడేళ్ల పాటు ఈ కేసులు, ఆర్థిక ఇబ్బందులు తాము తట్టుకోలేమని నిర్మొహమాటంగా కొందరు చెబుతున్నారు.నిన్నమొన్నటి వరకూ చంద్రబాబు జమిలి ఎన్నికలు వస్తాయని పదే పదే చెప్పేవారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు వరకూ ఇదే తంతు కొనసాగేది. తనకు ఢిల్లీ నుంచి సమాచారం ఉందని, జమిలి ఎన్నికలు వస్తాయని చంద్రబాబు చెప్పేవారు. దీంతో నేతలు కూడా జమిలి ఎన్నికలపై ఆశలు పెట్టుకున్నారు. అయితే ఇప్పుడు జమిలి ఎన్నికల ఊసు లేదు. కేంద్రంలో బీజేపీ కూడా ఆ ఆలోచన విరమించుకున్నట్లే కనపడుతుంది.దీంతో చంద్రబాబు జగన్ కు జైలు శిక్ష పడక తప్పదన్న సంకేతాలు మళ్లీ మొదలు పెట్టారు. జగన్ బెయిల్ రద్దవుతుందని, వచ్చే ఎన్నికల నాటికి జగన్ నేతృత్వంలో ఆ పార్టీ ఎన్నికలకు వెళ్లలేదని చంద్రబాబు పార్టీ అంతర్గత సమావేశాల్లో చెబుతున్నట్లు తెలుస్తోంది. జగన్ జైలుకు వెళితే వైసీపీలో కూడా ఆధిపత్య పోరు ఎక్కువై, తమకు అడ్వాంటేజీగా మారుతుందని, ఇప్పటి నుంచే నియోజకవర్గాల్లో ప్రజలతో మమేకం కావాలని చంద్రబాబు చెబుతున్నారు.అయితే ఇదంతా నేతలను యాక్టివ్ చేయడానికేనన్నది అందరికీ తెలిసిందే. గత రెండేళ్లుగా వేళ్ల మీద లెక్క పెట్టే నియోజకవర్గాల్లో తప్ప ఎక్కడా టీడీపీ నేతలు యాక్టివ్ గా లేరు. అందరూ ముసుగుతన్ని పడకేశారు. ఎన్నికలకు ఒక ఏడాది ముందు వారు యాక్టివ్ అయ్యే అవకాశముంది. అయితే ఇప్పటి నుంచే వారిని ప్రజల్లోకి పంపి పార్టీని బలోపేతం చేయాలన్నది చంద్రబాబు ప్రయత్నం. అందుకే చంద్రబాబు జమిలీ, బెయిల్ రద్దు వంటి అంశాలను ప్రస్తావిస్తున్నారు.

## తెలంగాణ, ఆంధ్రా నీటివివాదం చూస్తుంటే నవ్వు వస్తుంది: నక్కా ఆనంద్ బాబు




గుంటూరు: తెలంగాణ ఆంధ్రా నీటివివాదం చూస్తుంటే నవ్వు వస్తుందని మాజీ మంత్రి, తెలుగుదేశం సీనియర్ నేత నక్కా ఆనంద్ బాబు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్, కేసీఆర్ రైతులను అమాయకులనుకుంటున్నారన్నారు. తాను కొట్టినట్టు నటిస్తాను నువ్వు ఏడ్చినట్టు నటించు అన్నట్లుగా ఉంది ఇద్దరి సీఎంల వ్యవహారం ఉందన్నారు. తెలంగాణ విద్యుత్ కోసం కృష్ణ నీరు వాడుకొని సముద్రం పాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఇద్దరు సీఎంలు ఏదో చేస్తున్నాం అన్నట్లుగా నటిస్తున్నారన్నారు. ప్రాజెక్టుల వద్ద ఆంధ్ర పోలీసులు పహారా ఎందుకని ప్రశ్నించారు. అదేమన్న పాకిస్తాను బోర్డురా అని నిలదీశారు. గతంలో వైఎస్సార్ వల్ల డెల్టా ప్రాంతానికి అన్యాయం జరిగిందని చెప్పారు. జగన్‌రెడ్డి డ్రామాలు కట్టిపెట్టాలని హితవు పలికారు. ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. జగన్ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా నష్టం చేస్తుందని చెప్పారు. కేసీఆర్‌తో జగన్ కుమ్మక్కు అయ్యి పోలవరానికి అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏపీలో కొత్తగా 2,930 కరోనా కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరోనా కేసులు తగ్గుముఖం పట్టాయి. గడిచిన 24 గంటల్లో 90,532 శాంపిల్స్‌ను పరీక్షించగా వీటిలో 2,930 మందికి మాత్రమే కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కొవిడ్-19తో 36 మంది చనిపోయారు. కాగా 4,346 మంది కొవిడ్ నుండి పూర్తిగా కోలుకున్నారు. జిల్లాల వారీగా తాజాగా సంభవించిన కరోనా మరణాల వివరాలిలా ఉన్నాయి. చిత్తూరులో ఆరుగురు, తూర్పు గోదావరిలో ఐదుగురు, గుంటూరు, కర్నూల్‌లో నలుగురు చొప్పున, వైఎస్ఆర్ కడప, ప్రకాశ, శ్రీకాకుళంలో ముగ్గురు చొప్పున, అనంతపూర్, కృష్ణ, విశాఖపట్నంలో ఇద్దరు చొప్పున, నెల్లూరు, విజయనగరంలో ఒక్కరు చొప్పున మరణించారు.



## ఐఎల్ఈజీ వైస్ ఛైర్మన్‌గా ఐఏఎస్ అధికారి సమీర్‌శర్మ



విజయవాడ: ఇనిస్టిట్యూట్ ఆఫ్ లీడర్ షిప్, ఎక్సలెన్స్ అండ్ గవర్నెన్స్ (ఐఎల్ఈజీ) వైస్ ఛైర్మన్, మెంబర్ సెక్రటరీగా సమీర్‌శర్మ నియమితులయ్యారు. ఈ మేరకు సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ ఉత్తర్వులు జారీ చేశారు. సమీర్‌శర్మ ఇటీవలే కేంద్ర సర్వీస్ నుంచి రాష్ట్రానికి వచ్చారు.

## డెల్టా వేరియంట్‌లో మార్పులు.. ఇది ప్రమాదకర సమయం: డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక

జెనీవా: డెల్టా వేరియంట్ కారణంగా ప్రపంచం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) చీఫ్ టెడ్రోస్ అథానమ్ తాజాగా వ్యాఖ్యానించారు. తొలుత భారత్‌లో వెలుగు చూసిన ఈ వేరియంట్ ఇప్పటికే 98 దేశాలకు పాకిందని,




అత్యధిక కేసులకు కారణమయ్యే డామినెంట్ వేరియంట్‌గా మారుతోందని ఆయన తెలిపారు. “వేగంగా వ్యాపించే డెల్టా లాంటి వేరియంట్ల కారణంగా పరిస్థితి మరింత దిగజారుతోంది. కరోనా సంక్షోభానికి సంబంధించి అత్యంత ప్రమాదకరమైన స్థితిలో మనమున్నాంవవ అని టెడ్రోస్ పేర్కొన్నారు. వ్యాక్సినేషన్ తక్కువగా ఉన్న దేశాల్లో కరోనా రోగుల తాకిడికి బెడ్లు సరిపోక ఆస్పత్రులు తిప్పి పంపిస్తున్న దృశ్యాలు మళ్లీ సాధారణమైపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డెల్టా వేరియంట్ ప్రమాదకారి అని అభివర్ణించిన డబ్ల్యూహెచ్ఓ చీఫ్..ఈ వేరియంట్‌లో కొత్త మ్యూటేషన్ల కారణంగా ఇప్పటికీ పరిణామం చెందుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూ..తమ వ్యూహాల్లో, వాటి అమలులో తగు మార్పులు చేయాలని సూచించారు.

## తెలుగు భాషా పరిరక్షణకు పంచ సూత్రాలు: వెంకయ్య



హైదరాబాద్: భాషను కాపాడుకుంటేనే మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోగలమని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. భాషా పరిరక్షణ కోసం ఐదు సూత్రాలను సైతం ఆయన సూచించారు. శ్రీ సాంస్కృతిక కళాసారధి - సింగపూర్ సంస్థ తొలి వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమంలో అంతర్జాలం ద్వారా ఉపరాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతీయ సంస్కృతిని ఖండాంతరాలకు మోసుకువెళ్ళి అక్కడ మన అచారాలు కట్టుబాట్లు పాటిస్తూ, సంస్కృతిలోని గొప్పతనాన్ని తెలియజేస్తున్న ప్రవాస భారతీయుల్ని సాంస్కృతిక వారధులుగా అభివర్ణించిన ఉపరాష్ట్రపతి, వారంతా ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా మార్చేశా రని, వారి పాత్రను చూసి మాతృభూమి గర్విస్తోందని తెలిపారు. ఈ సాంస్కృతిక భావన మానవాళి పురోగతికి దోహదం చేస్తుందని ఆకాంక్షించారు.ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతుందన్న యునెస్కో నిర్వచనాన్ని గుర్తు చేసిన ఉపరాష్ట్రపతి, కళలు, జీవన విధానాలు, విలువలు, సంప్రదాయాలు, విశ్వాసాలు సైతం ఈ సంస్కృతిలో భాగాలే అని తెలిపారు. అనేక ప్రత్యేకతల కారణంగా భారతీయ సంస్కృతి సనాతన ధర్మంగా పరిఢవిల్లిందన్న ఆయన, పశువులు, చెట్లు, నదులను పూజించే భారతీయు సంప్రదాయం ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు. పేదలకు సాయం చేయడానికి భారతీయులు ధర్మంగా భావించారన్న ఉపరాష్ట్రపతి, మన జాతరలు, ఉత్సవాలు, తిరునాళ్ళు అందరూ కలిసి మెలసి జీవించడానికి సాయప డ్డాయని, ఇవన్నీ మన సంస్కృతి గొప్పత నాన్ని కళ్ళకు కడతాయని పేర్కొన్నారు. భారతదేశం అనేక భాషలు, సంస్కృతుల నిలయమన్న ఉపరాష్ట్రపతి, భిన్నత్వంలో ఏకత్వం మనందరినీ కలిపి ఉంచిందని, మనిషి మారినా సంస్కృతిని మరచిపోలేదని, మనిషి ఆదర్శవంతంగా జీవించడా నికి సంస్కృతి దోహదం చేస్తుందని తెలిపారు. ఖండంతరాలు దాటినా నేటికీ మన సంస్కృతిని కాపాడుకుంటున్న ప్రవాస భారతీయులకు అభినందనలు తెలిపారు. భాష, సంస్కృతులకు అవినాభావ సంబంధం ఉందన్న ఉపరాష్ట్రపతి, భాష మన సంస్కృతికి జీవనాడి అని, ఉన్నతమైన సంస్కృతి, ఉన్నతమైన సమాజానికి బాటలు వేస్తుందని తెలిపారు. భాషా వైవిధ్యం నాగరికతకు గొప్ప పునాది అన్న ఆయన భాష ద్వారా సంస్కృతి, సంస్కృతి ద్వారా సమాజం శక్తివంతమౌతాయని తెలిపారు. ప్రతి నాగరికతా తన గొప్పతనాన్ని భాష ద్వారా వ్యక్తం చేసిందన్న ఆయన, మన ఆటలు, మాటలు, పాటలు, సంగీతం, కళలు, పండుగలు, పబ్బాలు, సామూహిక కార్యక్రమాలు. వ్యాపార సంబంధాలు భాష లేకుండా పెంపొందలేవని పేర్కొన్నారు.కాలగమనంలోసరిహద్దులు మారినా, మాతృభాషలు మాత్రం మారలేదన్న ఉపరాష్ట్రపతి, మన ప్రజాసంగీతం, నాట్యం, ఆచారాలు, పండుగలు, సంప్రదాయ విజ్ఞానం, వృత్తుల వారసత్వం లాంటి వాటిని సంరక్షించుకోవడం మాతృభాషను కాపాడుకోవడం ద్వారానే వీలవుతుందని తెలిపారు. మాతృభాష అంటే తెలుగు భాష గురించి మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. మాతృభాషలో చదివితే ఎదగలేమనే అపోహ ప్రజల్లో ఉందని, భారతదేశ రాష్ట్రపతి మొదలుకుని ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇలా అందరూ మాతృభాషలో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగిన వారే అనే విషయాన్ని గుర్తించాలని సూచించారు.మాతృభాషను కాపాడుకునే దిశగా పంచ సూత్రాలను ఉపరాష్ట్రపతి ప్రతిపాదించారు. ప్రాథమిక విద్య మాతృభాషలో అందేలా చూడడం, పరిపాలనా భాషగా మాతృభాషకు ప్రాధా న్యత ఇవ్వడం, న్యాయస్థాన కార్యకలాపాలు, తీర్పులు మాతృభాషలో అందించడం, క్రమంగా సాంకేతిక విద్యలో మాతృభాషల వినియోగం పెరగడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళలో కుటుంబ సభ్యులతో తెలుగులోనే మాట్లాడాలని సూచించారు. మాతృభాష మాత్రమే నేర్చుకోవాలన్నది తన అభిమాతం కాదన్న ఆయన, మన భాష సంస్కృతులను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో, ఇతరుల భాష సంస్కృతులను గౌరవించడం కూడా అంతే ముఖ్యమన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రెండు వారాలకు ఓ భాష అంతరించిపోతోందని ఐక్యరాజ్యసమితి నివేదికలను ఉటంకించిన ఉపరాష్ట్రపతి, అందులో 196 భాషలు భారతదేశానివే ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో భాషను, సంస్కృతిని కాపాడుకోవాలని, ఇందు కోసం దేశవిదేశాల్లో ఉన్న భారతీయులంతా సంఘటితమై ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రారంభంలో ఆధ్యాత్మిక ప్రవచనాన్ని అందించిన కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామికి ఉపరాష్ట్రపతి ప్రణామాలు అర్పించారు. పీఠాధిపతులు, ఆధ్యాత్మికవేత్తలు ప్రజల్లోకి వెళ్ళి వారి ఒత్తిళ్ళను తొలగించేందుకు ఆధ్యాత్మికతను, సంస్కృతిని, ధర్మాన్ని వ్యాప్తి చేయాలని, అన్ని వర్గాల ప్రజలను తమ కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేయాలని ఆకాంక్షించారు.

# సంపాదకీయం

ఆదివారం 04 జూలై 2021

## కాంగ్రెస్ లో పంజాబ్ కుంపట్లు

ఉత్తరాది రాష్ట్రమైన పంజాబ్ రాజకీయాలు మారుతున్నాయి. రోజులు గడిచే కొద్దీ రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో స్పష్టత వస్తోంది. ఎవరు మిత్రులో, ఎవరు శత్రువులో తేలిపోతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరగనున్న ఎన్నికలకు సంబంధించి అధికార కాంగ్రెస్ సహా మరో నాలుగు పార్టీలు పోటీ పడుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ, రాష్ట్రాన్ని సుదీర్ఘ కాలం పాలించిన ప్రాంతీయ పార్టీ అకాలీదళ్, కేంద్రంలో చక్రం తిప్పుతున్న భారతీయ జనతా పార్టీ, దేశంలో పెద్ద రాష్ట్రమైన యూపీని గతంలో పాలించిన మయావతి సారథ్యంలోని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఎన్నికల్లో తమ అదష్టాన్ని పరీక్షించేందుకు వ్యూహారచనలో తలమునకలయ్యాయి. రెండు ప్రధాన పార్టీలైన అకాలీదళ్, బీఎస్పీ కలసి పోటీ చేయాలని నిర్ణయించడం తాజా పరిణామం. రెండు దశాబ్దాల పాటు కమలం పార్టీతో కలసి పని చేసిన అకాలీదళ్ కేంద్రం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలపై దానితో విభేదించి ఆ పార్టీకి దూరమైంది. దీంతో బీఎస్పీ పేరుతో కొత్త మిత్రుడిని వెతుక్కుంది. సహజంగానే ఆప్, కాంగ్రెస్, బీజేపీలతో పొసగని నేపథ్యంలో మిగిలిన ఏకైకపార్టీ బీఎస్పీతో పొత్తుకు సిద్ధమైంది. రెండు పార్టీల మధ్య పొత్తు ను అకాలీదళ్ అధినేత సుఖ్ బీర్ సింగ్ బాదల్, బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శి సతీశ్ చంద్ర మిశ్రా చండీగఢ్లో అధికారికంగా ప్రకటించారు. ఒప్పందం మేరకు మొత్తం 117 సీట్లకు అకాలీలు 90, బీఎస్పీ మిగలిన 27 సీట్లలో పోటీ చేస్తాయి. నిజానికి అకాలీలకు బీఎస్పీ పాత మిత్రుడే. 1996 పార్లమెంటు ఎన్నికల్లో రెండు పార్టీలు పొత్తు పెట్టుకుని మంచి ఫలితాలు సాధించాయి. మొత్తం 13 పార్లమెంటు సీట్లకు బీఎస్పీ పోటీ చేసిన మూడు చోట్లా విజయ దుందుభి మోగించింది. పది సీట్లలో పోటీచేసిన అకాలీదళ్ 8 సీట్లను కైవసం చేసుకుంది. కాలక్రమంలో అకాలీలు కమలానికి చేరువ అవడంతో సహజంగానేబీఎస్పీ దూరమైంది. జాబ్ లో దాదాపు 32 శాతం దళిత జనాభా ఉంది. మరో 32 శాతం ఓబీసీలు. హిందూ, సిక్కు, బౌద్ధులు, జైనులు మిగిలిన జనాభా. సంపన్న జాట్ సిక్కులు అకాలీలకు దన్నుగా నిలుస్తుంటారు. పల్లెల్లో ఈ పార్టీకి మంచి పట్టుంది. వీరికి తోడు బీఎస్పీ ద్వారా దళిత ఓటుబ్యాంకు జత చేరితే అధికారాన్ని అందుకోవచ్చన్నది అకాలీల అంచనా. బీఎస్పీకి రాష్ట్రంలోని మాల్వా, మాజా, దోవబా ప్రాంతాల్లో ప్రాబల్యం ఉంది. ఇక్కడ దళిత జనాభా ఎక్కువ. మాల్వా నుంచి ఏడు, మాజా ప్రాంతం నుంచి అయిదు, దోవుబా ప్రాంతం నుంచి ఎనిమిది?. మొత్తం పాతిక సీట్లలో పోటీ చేయాలని బీఎస్పీ ప్రాథమికంగా నిర్ణయించింది. అయిదేళ్ల క్రితం 2017 ఎన్నికల్లో మొత్తం 117 సీట్లకు పాటియాలా మాజీ మహారాజు కెప్టెన్ అమరీందర్ సింగ్ సారథ్యంలో హస్తం పార్టీ 77 సీట్లను సాధించి తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది. అనూహ్యంగా ఆప్ పార్టీ 20 సీట్లు సాధించి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. కలసి పోటీచేసిన అకాలీదళ్ 15, కమలం పార్టీ మూడు సీట్లతో ఘోర పరాజయాన్ని చవిచూశాయి. లోక్ జనశక్తి పార్టీ రెండు సీట్లు సాధించగా, బీఎస్పీ కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది. 2019 పార్లమెంటు ఎన్నికల్లోనూ హస్తం పార్టీ హవా కనబరిచింది. మొత్తం 13 సీట్లకు గాను ఆ పార్టీ 8, అకాలీదళ్2, కమలం పార్టీ 2, ఆప్ పార్టీ ఒక్క సీటు సాధించాయి. వచ్చే ఏడాది ఎన్నికల్లోనూ విజయబావుటా ఎగురవేయాలని కెప్టెన్ అమరీందర్ తహతహలాడుతున్నారు. ఇందుకోసం ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత కిషోర్ ను సలహాదారుగా నియమించుకున్నారు. రూపాయి జీతంతో ఆయనకు కేబినెట్ హోదా కల్పించారు. కాంగ్రెస్ లోనూ లుకలుకలు లేకపోలేదు. మాజీ క్రికెటర్ నవజ్యోతి సింగ్ సిద్ధూ పార్టీలో అమరీందర్ కు పోటీదారుగా మారారు. హైకమాండ్ ఆయనకు డెప్యూటీ సీఎం, లేదా పీసీసీ చీఫ్ పదవుల్లో ఏదో ఒకటి కట్టబెట్టాలని కోరుతోంది. ఇందుకు సీఎం ససేమిరా అంటున్నారు. ఇటీవల మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలోని త్రిసభ్య కమిటీ పంజాబ్ వెళ్లి హైకమాండ్ కు నివేదిక సమర్పించింది. అంతర్గత కలహాలు కాంగ్రెస్ పార్టీ కొంప ముంచే ప్రమాదం లేకపోలేదు.

# దిశ ఏ దశకు

విజయవాడ, జూలై 3, (న్యూస్ పల్స్)ఆంధ్రాలో రాజకీయ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. దేశంలో చాలా రాష్ట్రాలు కరోనా నుంచి బయటపడ్డాయి. ఏపీకి మాత్రం ఆ వేదన పూర్తిగా తొలగిపోలేదు. కొంచెం తెరపి ఇచ్చింది. పూర్తిగా లాక్ డౌన్ ఎత్తేయలేదు. అప్పుడే రాజకీయాల్లో గ్యాప్ వచ్చేసిందని నాయకులు రంగంలోకి దిగిపోయారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కరోనా బాధితుల పేరుతో సాధన దీక్ష చేశారు. ఇంకోవైపు అమల్లోకి రాని చట్టానికి ఒక యాప్ తెచ్చి అదో వింతగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి కౌంటర్ ఇచ్చారు. నిజానికి రాష్ట్రం గతంలో ఎన్నడూ లేనంత గడ్డు పరిస్థితుల్లో ఉంది. పొరుగు రాష్ట్రం తెలంగాణ నీటి వనరులపై ఒత్తిడి పెంచింది. ఏపీ , తెలంగాణల మధ్య పెరుగుతున్న ఈ వివాదాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. రాజకీయ అవసరాల దృష్ట్యా కేంద్రం సైతం తెలంగాణ వైపే మొగ్గు చూపే పరిస్థితులున్నాయి. కానీ పేరు గొప్ప పెద్ద నాయకులిద్దరూ దీనిపై మాట్లాడేందుకు సాహసించడం లేదు. కనీసం పార్టీల అధినేతలుగా తమ విధానం కానీ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కానీ ప్రకటించడం లేదు. రాష్ట్రంలో అంతర్గతంగా చక్కదిద్దుకోవాల్సిన అంశాలపై మాత్రం రచ్చ చేస్తున్నారు. అవకాశ వాదానికే అగ్రతాంబూలమని మళ్లీ మళ్లీ చాటి చెబుతున్నారు. కరోనా తగ్గుముఖం పట్టే కొద్దీ ఈ గొడవ మరింతగా ముదురుపాకాన పడటం ఖాయం. తాజాగా మహిళా రక్షణ అంశంపై వైసీపీ, టీడీపీలు రచ్చ మొదలు పెట్టాయి. ఏడాదిన్నర క్రితం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన 'దిశ ' చట్టం దేవతా వస్త్రం. అది అమల్లోకి వచ్చే అవకాశాలు లేవు . పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశాలు శూన్యం. అయినా అది అమల్లోనే ఉందన్న విధంగా నమ్మబలుకుతోంది ప్రభుత్వం. తెలంగాణలో మహిళపై చోటు చేసుకున్న తీవ్రమైన ఘాతుకాన్ని ఆసరాగా చేసుకుంటూ అప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ దిశ బిల్లును ఆమోదించింది. భారత నేరస్మతికి సంబంధించిన చట్టాల మార్పులు పార్లమెంటుతోనూ, రాష్ట్రపతి ఆమోదంతోనూ ముడి పడి ఉంటాయి. మహిళలకు సత్వర న్యాయం అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని తప్పు పట్టలేం. కానీ ఆచరణాత్మకం కాని ఆశయం వృథా ప్రయత్నం. దిశ బిల్లును ఆమోదించి ఏళ్లు గడుస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడానికి ఇదే కారణం. అందులోనూ వాస్తవికతకు దూరంగా బిల్లును రూపకల్పన చేయడంలోనే అపరిపక్వత కనిపించింది. రెండు వారాల్లో దర్యాప్తు పూర్తి, నాలుగు వారాల్లో శిక్ష వంటి అసాధారణ వేగం అమలుకు నోచుకునే పరిస్థితి ఉండదు. ప్రస్తుతమున్న చట్టాలను పకడ్బందీగా అమలు చేసి, వేగాన్ని పెంచి, పోలీసుల్లో జవాబుదారీతనం కల్పిస్తే మహిళలకు న్యాయం జరుగుతుంది. అమల్లో ఉన్న చట్టాలే చాలావరకూ యంత్రాంగం నిర్లక్ష్యం, నిర్లిప్తతల కారణంగా ఆచరణకు నోచుకోవడం లేదు. అందువల్ల మహిళా రక్షణ పై అమల్లో లేని చట్టం ప్రచారానికి తప్ప ఎందుకూ కొరగానిదనే చెప్పాలి. నిజానికి చంద్రబాబు నాయుడు తన సాధన దీక్షకు కౌంటర్ ' దిశ' యాప్ విడుదల అని భావించారు. అది రాజకీయ విమర్శ. బాబు దీక్షను చూసి ముఖ్యమంత్రి జగన్ భయపడుతున్నారనుకోవడం భ్రమే. పైపెచ్చు కరోనా బాధితుల అంశానికి, మహిళా రక్షణకు సంబంధమే లేదు. అయినా ఏదో రకంగా ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవాలనే తలంపుతోనే ఈ ఆరోపణకు దిగారు. కానీ యాప్ లోని ఫీచర్లు మాత్రం మహిళలకు చాలా ఉపయోగకరంగా తీర్చిదిద్దడం మంచి పరిణామం. తాను కష్టాల్లో పడ్డప్పుడు సమీప పోలీసు స్టేషన్లకు తెలిపే ప్రత్యేక నంబర్లు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. అయితే అనుమానాస్పద వాతావరణం ఉన్నప్పుడు సమీప పోలీసు స్టేషన్లను అలర్ట్ చేసే 'ట్రాక్ మై ట్రావెల్' ఫీచర్ మాత్రం కచ్చితంగా మహిళల రక్షణకు ఉపకరిస్తుంది. మహిళలను చెరపట్టే వాళ్లు చాలా జాగ్రత్తగా నీడలాగా వెంటాడి హాని చేస్తుంటారు.

ముందస్తుగానే వాతావరణం చాలావరకూ తెలిసిపోతుంటుంది. అటువంటి పరిస్థితుల్లో పోలీసు యంత్రాంగాన్ని అలర్ట్ చేయడమనేది చాలా అవసరం. సంఘటన జరిగిన తర్వాత కంటే ముందుగా మేలుకొనే రీతిలో యాప్ రూపకల్పన చేయడం వినూత్నమనే చెప్పాలి. అదే విధంగా యాప్ డౌన్ లోడ్ చేసుకున్న వారు నేరాలు ఎక్కువ గా జరిగే ప్రాంతాలకు వెళ్లినప్పుడు కూడా అలర్ట్ అయ్యే విధానమూ ఇందులో ప్రత్యేకత. మొత్తానికి అన్నిటినీ రాజకీయాలతో ముడి పెట్టకుండా ఇటువంటి అంశాలపై పార్టీలన్నీ బాధ్యత తీసుకుంటే మహిళలకు రక్షణ దొరుకుతుంది. చంద్రబాబు నాయుడు, జగన్ మోహన్ రెడ్డి రాజకీయాలు చేయడంలో ఒకరికంటే ఒకరు మించిపోతున్నారు. చంద్రబాబును ఆర్థిక మూలాల నుంచి దెబ్బతీయాలని జగన్ చూస్తున్నారు. అమూల్ డైరీని ప్రభుత్వం దాదాపు దత్తత తీసుకుని మరీ ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో అనేక డెయిరీలు దెబ్బతిని ఉన్నా పట్టించుకోవడం లేదు. హెరిటేజ్ ను ప్రజలకు దూరం చేయడంలో భాగంగా అమూల్ పై విశ్వాసం పెంచుతున్నారు. గతంలో తాను అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు సైతం జగన్ ఆర్థిక మూలాలున్న సంస్థలను ప్రభుత్వ పరంగా దెబ్బతీయడానికి ప్రయత్నించారు. తాజాగా పక్కనున్న తమిళనాడును చూసి ముఖ్యమంత్రి నేర్చుకోవాలంటూ చంద్రబాబు సుద్దులు మొదలు పెట్టారు. అమ్మ క్యాంటీన్లను స్టాలిన్ కొనసాగించడాన్ని ప్రస్తావించారు. మరి రాజీవ్ ఆరోగ్యశ్రీ ని కొనసాగించకుండా ఎన్టీయార్ వైద్య సేవగా ఎందుకు మార్పు చేశారో చంద్రబాబు నాయుడే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. అలాగే తన పేరుతోనే ప్రభుత్వ పథకాలను రకరకాలుగా అమలు చేసిన ఘనత కూడా చంద్రబాబుదే. అదే ఒరవడిని జగన్ కూడా కొనసాగిస్తున్నారు. చంద్రన్న తోఫా, చంద్రన్న కానుకలు అప్పటి పథకాలైతే జగనన్న అమ్మ ఒడి, జగనన్న దీవెన నేటి పథకాలు. మొత్తమ్మీద ఈ గురివింద రాజకీయ వేత్తల వల్ల రాష్ట్రం నష్టపోతోంది. కేంద్రంతోనూ, ఇతర రాష్ట్రాలతోనూ డీల్ చేయాల్సిన సీరియస్ విషయాలపై ఇద్దరు నాయకులూ శ్రద్ధ పెట్టడం లేదు.

# పవన్ కు కేంద్ర మంత్రి పదవి..?

ఏలూరు, జూలై 3, (న్యూస్ పల్స్)మొత్తానికి బీజేపీ కేంద్ర మంత్రి వర్గ విస్తరణకు రెడీ అవుతోంది అని ఢిల్లీ వర్గాల భోగట్టా. అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తి అయినా కొందరు మంత్రుల పనితీరులో ఏ మాత్రం మెరుగుదల లేదు, అలాగే కొందరు మరణించారు. మరి కొందరు మంత్రులకు అదనపు శాఖలు వెళ్ళాయి. వారంతా పని భారంతో ఒత్తిడికి లోను అవుతున్నారు. ఇక వీటితో పాటు దేశంలోని 28 రాష్ట్రాలలో కొన్ని చోట్ల అసలు కేంద్ర ప్రాతినిధ్యమే లేదు. దాంతో పాటుగా ముంచుకు వస్తున్న వివిధ రాష్ట్రాల ఎన్నికలు. ఇవన్నీ కూడా మోడీని విస్తరణకు రెడీ అవమని చెబుతున్నాయి. ఇక ఏపీ నుంచి చూసుకుంటే మూడేళ్ళుగా కేంద్ర మంత్రివర్గంలో ఎవరూ లేరు. చంద్రబాబు తన మంత్రులను 2018 మార్చిలో వెనక్కి పిలిపించి రాజీనామాలు చేయించారు. ఇక 2019 తరువాత వైసీపీ పవర్ లోకి వచ్చింది. జగన్ కేంద్రంలో చేరలేదు. దాంతో ఏపీ నుంచి ఏ ఒక్కరూ లేకుండా పోయారు. ఆ లోటుని ఈసారి భర్తీ చేస్తారు అంటున్నారు. అయితే బీజేపీకి ఇక్కడ ఎంపీలు ఎవరూ లేరు దాంతో అయితే వైసీపీ, లేకపోతే జనసేనల నుంచే కొత్త మంత్రులను ఎన్నుకోవాలి. ఈ విషయంలో పవన్ కళ్యాణ్ మీదనే కమలం చూపు ఉంది అంటున్నారు. పవన్ కళ్యాణ్ స్వయంగా చాన్నాళ్ల క్రితం ఒక మాట చెప్పారు. తన పార్టీని నాడు బీజేపీ పెద్దగా ఉన్న అమిత్ షా విలీనం చేయమన్నారు అని. తాను మాత్రం ఆ పని చేయనే చేయను అని చెప్పాను అని కూడా గొప్పగా చెప్పుకున్నారు. అయితే ఇపుడు మరోసారి విలీనం ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన పేరుకు మాత్రమే ఉంది. ఆయన నాదెండ్ల మనోహర్ తప్ప మూడవ నాయకుడు పేరు ఎవరూ చెప్పలేరు. క్యాడర్ అనబడే అభిమానులు ఉన్నారు. వారిని సంఘటితం చేస్తే పనితనం కూడా జనసేనకు లేదని ఏడేళ్ళ ప్రస్థానంతో తేలిపోతోంది. దాంతో పవన్ కళ్యాణ్ రాజకీయంగా దూకుడు చేయాలంటే బీజేపీలోకి జనసేనకు కలిపేయమని ఢిల్లీ పెద్దలు వత్తిడి తెస్తున్నట్లుగా ప్రచారం అయితే సాగుతోంది. సరిగ్గా ఇదే విషయంలో చిరంజీవిని గుర్తు చేసుకోవాలి. ఆయన తన పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలను అందరికీ కాంగ్రెస్ లో విలీనం చేసి కేంద్ర మంత్రి అయ్యారు. ఇపుడు పవన్ కళ్యాణ్ వెనక ఎమ్మెల్యేలు ఎవరూ లేరు. ఉన్న ఒకే ఒక ఎమ్మెల్యే రాపాక వర ప్రసాద్ వైసీపీకి జై కొడుతున్నాడు. అయినా సరే పవన్ కళ్యాణ్ కి యూత్ లో ఉన్న చరిష్మాను దృష్టిలో ఉంచుకుని బీజేపీ బిగ్ ఆఫర్ ఇస్తోంది. ఆయన పార్టీని విలీనం చేస్తే కేంద్ర మంత్రిని చేస్తామని కూడా హామీ ఇస్తోంది. మరి ఈ విషయంలో పవన్ ఆలోచించుకుంటే అనూహ్యంగా కొత్త కేంద్ర మంత్రి ఆయనే అవుతారు. అలా బీజేపీ మనిషిగానే పవన్ కళ్యాణ్ కి మోడీ టీమ్ లో చోటు ఉంటుంది తప్ప జనసేనాని గా తీసుకోరు అంటున్నారు. అంటే గట్టి షరతే పెట్టారన్న మాట. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# కొనసాగుతున్న విద్యుత్ వివాదం

కర్నూలు, జూలై 3, (న్యూస్ పల్స్)సాగునీటి ప్రాజెక్టులలో విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి చెలరేగిన వివాదం కొనసాగుతూనే ఉంది. ప్రాజెక్టులలో సరిపడా నీరు లేనప్పుడే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాన్ని తెలంగాణ సర్కారు బేఖాతరు చేసింది. గురువారం నాడు కూడా కృష్ణానదిపై ఉన్న అన్ని ప్రాజెక్టుల నుండి విద్యుత్ ఉత్పత్తి కొనసాగింది. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టుల వద్ద పెద్దఎత్తున పోలీసులను మోహరింపచేశాయి. సాధారణ ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించాయి. ఈ వ్యవహారంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు విడివిడిగా లేఖ రాశారు. విద్యుత్ ఉత్పత్తికోసం తెలంగాణ అక్రమంగా వాడుకున్న నీటిని నిలుపుదల చేయాలని, కృష్ణా బోర్డు పరిధిలో ఉన్న అన్ని ప్రాజెక్టుల వద్ద కేంద్ర బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేయాలని ఈ లేఖల్లో కోరారు. అంతకుముందు శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల వద్ద రెండు రోజుల నుండి చేస్తున్న విద్యుత్ ఉత్పత్తిని గురువారం నాడు కూడా తెలంగాణ ప్రభుత్వం కొనసాగించింది. దీంతో నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులకు చెందిన ఆంధ్రప్రదేశ్ అధికారులు విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలని కోరుతూ తెలంగాణా అధికారులకు వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించారు. పులిచింతల ప్రాజెక్టు వద్ద ఎస్‌ఇ రమేష్‌బాబు నుండి తెలంగాణ జెన్‌కో అధికారులు వినతిపత్రం తీసుకున్నారు. నాగార్జున సాగర్ వద్ద ఎపి అధికారులను తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారు. ప్రాజెక్టు ఎస్‌ఇ గంగరాజు, ఆర్‌డిఓ పార్థసారథి, డిఎస్‌పి ప్రసాద్‌లనుంచి వినతిపత్రం తీసుకోవడానికి టి. జెన్‌కో అధికారులు నిరాకరించడంతో ఆ రాష్ట్ర పోలీసులు వీరిని వెనక్కి పంపారు. తానొక్కడినే వెళ్లి వినతిపత్రం ఇస్తానని చెప్పినా తెలంగాణ అధికారులు ఒప్పుకోలేదని, ఫ్యాక్స్ ద్వారా పంపమని చెప్పారని ఎస్‌ఇ గంగరాజు మీడియాకు చెప్పారు. ఆ తరువాత కూడా ప్రాజెక్టుల నుండి విద్యుత్ ఉత్పత్తి కొనసాగింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జూరాల ప్రాజెక్టు వంతెనపై రాకపోకలను తెలంగాణ పోలీసులు నిషేధించారు. గద్వాల, ఆత్మకూరు, మక్తల్ మధ్య కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మరోవైపు కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, రాజోలు బండ డైవర్షన్ స్కీమ్ వద్ద ఎపి పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. ప్రాజెక్టుల వద్ద ఎవరు గుమికూడరాదని కర్నూలు ఎస్‌పి ఫకీరప్ప హెచ్చరించారుపులిచింతల ప్రాజెక్టు వద్ద మరో వివాదం తలెత్తింది. బ్యారేజి పదవ గేటు వద్ద తెలంగాణ రాష్ట్ర పోలీసులు బ్యారికేడ్లు పెట్టి సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. దీనిని బ్యారేజి అధికారులు తీవ్రంగా తప్పు పడుతున్నారు. బ్యారేజి నిర్వహణ బాధ్యత పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదేనని, ఎటువంటి హక్కు లేకుండా బ్యారికేడ్లు పెట్టడం పనులకు ఆటంకం కలిగించడమేనని పులిచింతల ఇఇ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పోలీసులను వెనక్కి పిలవాలని తెలంగాణ అధికారులను కోరినట్టు ఆయన చెప్పారు.

**శ్రీశైలం డ్యాం లో తెలంగాణ విథ్యుత్ ఉత్పత్తి వెంటనే నిలిపివేయాలి**

**రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ డిమాండ్**

నంద్యాల కర్నూలు నగరంలో కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. శనివారం నాడు నంద్యాల నుండి రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ,,కృష్ణా, తుంగభద్ర, నదుల లో అక్రమ ప్రాజెక్టులు అరికట్టాలి, శ్రీశైలం డ్యాంలో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలి ,,రాయలసీమ కరువు ను తీర్చేందుకు 400 టిఎంసి జలాలు కేటాయించాలని ,,కృష్ణ రివర్ బోర్డు కర్నూల్ లో ఏర్పాటు చేయాలి ,,రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ డిమాండ్ చేశారు. శ్రీశైలం డ్యాం లో తెలంగాణ వారు విథ్యత్ ఉత్పత్తి అపకుంటే శ్రీశైలం డ్యాం ను ముట్టడిస్తామని హెచ్చరించారు. దీనిపై మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే కలుగ చేసుకుని రాయలసీమ రైతులకు అన్యాయం జరుగ కుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వంకిరి రామచంద్రుడు పాల్గొన్నారు.

# కిరణ్ ప్రత్యర్థికి పోస్ట్

తిరుపతి, జూలై 3, (న్యూస్ పల్స్)చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం.. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కలిసొచ్చిన నియోజకవర్గం. చాలా ఏళ్ళు కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడుగా ఎదుగుతూ వచ్చిన కిరణ్.. చిత్తూరు జిల్లా వాయల్పాడు(నియోజకవర్గాల పునర్విభజనకు ముందు) నుంచి మూడు సార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో పీలేరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఆ తర్వాత వైఎస్సార్ మరణం, రోశయ్య సీఎం బాధ్యతల నుంచి తప్పుకోవడం లాంటి పరిణామాల నేపథ్యంలో కిరణ్‌కు ఊహించని విధంగా సీఎం పీఠం దక్కిన విషయం తెలిసిందే. అయితే దశాబ్దాల పాటు చింతల రామచంద్రారెడ్డి, నల్లారి కుటుంబానికి ప్రత్యర్థిగా ఉంటున్నారు. టీడీపీలో ఒకసారి ఎమ్మెల్యే అయిన చింతల, కిరణ్‌పై పలుమార్లు ఓటమి పాలయ్యారు. ఇక 2009లో పీలేరులో ప్రజారాజ్యం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఇక 2014 ఎన్నికల్లో చింతల వైసీపీ నుంచి నిలబడగా, జై సమైక్యాంధ్ర పార్టీ నుంచి కిరణ్ సోదరుడు నల్లారి కిషోర్ పోటీ చేశారు. కానీ గెలుపు మాత్రం చింతలకే దక్కింది. 2019 ఎన్నికల్లో సేమ్ సీన్ రిపీట్ అయింది. కాకపోతే నల్లారి కిషోర్ టీడీపీ నుంచి నిలబడి ఓడిపోయారు. ఇలా నల్లారి ఫ్యామిలీకి ప్రత్యర్థిగా ఉన్న చింతల?ఎమ్మెల్యేగా మంచి పనితీరు కనబరుస్తున్నారు. ఇప్పటికే సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న చింతల?ఇప్పుడు ఏదైనా పదవి దక్కకపోదా? అని ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఏదైనా పదవి దక్కకపోతే భవిష్యత్‌లో మళ్ళీ ఛాన్స్ దొరకదని భావిస్తున్నారు. మొదట్లోనే కేబినెట్‌లో తనకు చోటు దక్కుతుందని చింతల భావించారు. కానీ సామాజికవర్గాల సమీకరణాల్లో భాగంగా చింతలకు మంత్రి పదవి దక్కలేదు. అలా అని వేరే నామినేటెడ్ పదవులు సైతం చింతలకు దక్కలేదు. ఈ క్రమంలోనే జగన్ కేబినెట్‌లో మార్పులు చేయడానికి సిద్ధమవుతున్నారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో చింతల?జగన్‌ని కలవనున్నారని తెలుస్తోంది. ఈసారి ఎలాగైనా ఏదొక పదవి దక్కించుకోవడానికే చింతల రెడీ అయ్యారని, ఈ సారి ఏ పదవి దక్కకపోతే, మళ్ళీ ఛాన్స్ రాదేమో అనే అభిప్రాయంతో ఉన్నారని తెలుస్తోంది. చూడాలి మరి నల్లారి ఫ్యామిలీ ప్రత్యర్థికి జగన్ ఎలాంటి అవకాశం ఇస్తారో?

# పవన్ కళ్యాణ్ ప్లేస్ ఛేంజ్ అవుతారా




విజయవాడ, జూలై 3, (న్యూస్ పల్స్)జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నెక్ట్స్ ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారు? అంటే ఇంకా ఈ విషయంలో ఎలాంటి క్లారిటీ లేదనే చెప్పొచ్చు. ప్రశ్నించడం కోసమని చెప్పి జనసేన పెట్టిన పవన్..2014 ఎన్నికల్లో పోటీ చేయకుండా టీడీపీ-బీజేపీలకు మద్దతు ఇచ్చి, వారు అధికారంలోకి రావడానికి కృషి చేశారు. ఇక 2019 ఎన్నికల్లో టీడీపీ-బీజేపీలతో పొత్తు వద్దు అని చెప్పి, కమ్యూనిస్టులు, బిఎస్పిలతో పొత్తు పెట్టుకుని తొలిసారి ఎన్నికల బరిలో దిగారు. పవన్ సైతం గాజువాక, భీమవరం నియోజకవర్గాల్లో పోటీకి దిగారు. ఈ రెండుచోట్ల కాపు ఓటర్లు ఎక్కువగా ఉండటంతో, పవన్ పోటీ చేశారు. కానీ ఊహించని విధంగా పవన్ రెండుచోట్ల ఓడిపోయారు. అటు జనసేనకు సైతం ఒక సీటు వచ్చింది. రాజోలులు జనసేన గెలిచింది. అలా గెలిచిన ఎమ్మెల్యే ఇప్పుడు వైసీపీలో పనిచేస్తున్నారు. అయితే ఇంత ఓటమి వచ్చాక పవన్ పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాలు ఏమి చేయడం లేదు. ఈ రెండేళ్లలో జనసేనని పవన్ నిలబెట్టే ప్రయత్నాలు చేయలేదు. పైగా బీజేపీతో పొత్తు పెట్టుకుని సేఫ్‌గా రాజకీయం చేస్తున్నారు. అయితే నెక్ట్స్ పవన్ పోటీ చేసే సీటు విషయంలో క్లారిటీ రావడంలేదు. పవన్ కళ్యాణ్ కంటూ ఒక నియోజకవర్గం పర్మినెంట్‌గా లేదు. చంద్రబాబుకు కుప్పం, జగన్‌కు పులివెందుల ఉన్నాయి. కానీ పవన్ సీటు విషయంలో క్లారిటీ లేదు. పవన్ మళ్ళీ గాజువాక, భీమవరం స్థానాల్లో పోటీ చేస్తారా? లేక వేరే సీటులోకి వెళ్తారా? అనే విషయం తెలియడం లేదు. ఇప్పుడున్న పోటీలో త్వరగా సీటు ఫిక్స్ చేసుకుంటే, వచ్చే ఎన్నికలనాటికి అక్కడ జనసేనని బలోపేతం చేసుకోవచ్చు. కానీ పవన్ మాత్రం ఎందులోనూ క్లారిటీ ఇవ్వడం లేదు. మళ్ళీ గాజువాక, భీమవరం స్థానాల్లో పోటీకి దిగితే, ఇప్పటినుంచే ఆ రెండుచోట్ల పవన్ యాక్టివ్‌గా పనిచేయాలి. తాను డైరక్ట్‌గా కాకపోయిన, పార్టీలో బలమైన నేతలనీ అక్కడ పెట్టి పనిచేయించాలి. లేదా వేరే సీటులో బరిలో దిగాలని అనుకుంటే, అక్కడ పార్టీని లైన్ చేయాలి. కానీ ఇవేమీ పవన్ చేయడం లేదు. అంటే వచ్చే ఎన్నికల వరకు పవన్ సీటు విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు.

# ఆ సామాజికవర్గానికే చెక్

గుంటూరు, జూలై 3, (న్యూస్ పల్స్)జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సామాజికవర్గాలకు న్యాయం చేస్తారన్న పేరుంది. ఆయన సంక్షేమ పథకాలను కూడా పార్టీలు, ప్రాంతాలు, కులాలు, మతాలకు అతీతంగా అందిస్తానని పదే పదే చెబుతున్నారు. కానీ పదవుల పంపకంలో మాత్రం జగన్ ఒక్క సామాజికవర్గాన్ని పక్కన పెట్టినట్లే కన్పిస్తుంది. ఈ రెండేళ్లలో జగన్ భర్తీ చేసిన పదవుల్లో కమ్మ సామాజికవర్గంలో ఒక్కరికి కూడా జగన్ పదవులు ఇవ్వలేదు. ఎస్.సి, ఎస్టీ,బీసీ, మైనారిటీ, కాపు కులాలకు ప్రాధాన్యత ఇచ్చిన జగన్ కమ్మ కులాన్ని మాత్రం దగ్గరకు రానివ్వడం లేదు. చంద్రబాబు సామాజికవర్గం అని వారిని పక్కనపెట్టారా? అన్న చర్చ నడుస్తుంది. నిజానికి కమ్మ సామాజికవర్గమైనా గత ఎన్నికల్లో జగన్ కు అనేకమంది నేతలు అండగా నిలిచారు. అనేక నియోజకవర్గాల్లో కమ్మ సామాజికవర్గం నేతలే దగ్గరుండి వైసీపీ అభ్యర్థులను గెలిపించారు. అయినా జగన్ వారిని పట్టించుకోవడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. కేబినెట్ లో ఒక్క కొడాలి నాని తప్ప ఎక్కడా కమ్మ సామాజికవర్గం నేతలకు చోటు లేకుండా పోయింది. నిజానికి చిలకలూరి పేటలో విడుదల రజనీ ఎమ్మెల్యే అయ్యేందుకు మర్రి రాజశేఖర్ పని చేశారు. తన సీటును కూడా త్యాగం చేశారు. కానీ రెండేళ్లలో అనేక అవకాశాలు వచ్చినా జగన్ ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదు. తన పట్ల నమ్మకంగా ఉన్న మర్రి రాజశేఖర్ కు జగన్ ముందే అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇటీవల అదే జిల్లా నుంచి లేళ్ల అప్పిరెడ్డిని ఎమ్మెల్సీగా ఎంపిక చేసి మర్రిని దూరం పెట్టడం కూడా చర్చనీయాంశమైంది.

## కొత్త వాళ్లను కొనసాగిస్తారా

విజయవాడ, జూలై 3, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరి కొద్ది రోజుల్లోనే తన మంత్రి వర్గాన్ని విస్తరించనున్నారు. ఈ విస్తరణలో దాదాపు 95 శాతం మంది మంత్రులు తమ పదవులను కోల్పోతారు. ముఖ్యమైన వారిని తప్ప జగన్ తన కేబినెట్ లో అందరినీ తప్పిస్తారంటున్నారు. కొత్త వారికి అవకాశం ఇవ్వాలని జగన్ భావిస్తున్నారు. పార్టీని, ప్రభుత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే వారినే ఎంపిక చేయనున్నారు. సామాజికవర్గాలు, జిల్లాల వారీగా పరిగణనలోకి తీసుకుని కొత్త మంత్రుల ఎంపిక ఉంటుందంటున్నారు.అయితే ప్రస్తుతం జగన్ కేబినెట్ లో ఉన్న ఇద్దరు తప్ప అందరూ రెండున్నరేళ్లు మంత్రిగా పూర్తి చేసుకున్న వారే. మధ్యలో శాసనమండలిని రద్దు చేస్తూ అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడంతో పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణలను జగన్ మంత్రివర్గం నుంచి తొలగించాల్సి వచ్చింది. అప్పుడు ఆ ఇద్దరి స్థానంలో మరో ఇద్దరికి అవకాశం జగన్ కల్పించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన అప్పలరాజు, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన చెల్లుబోయిన వేణుగోపాల్ లకు ఏడాది క్రితమే అవకాశం దక్కింది.వీరిద్దరూ మంత్రి పదవి చేపట్టి ఒకటన్నర సంవత్సరమే అవుతుండటంతో వారిని మంత్రివర్గం నుంచి జగన్ తప్పించరన్న టాక్ పార్టీలో బలంగా విన్పిస్తుంది. శ్రీకాకుళం జిల్లాలో అప్పలరాజుకు మంత్రి పదవి ఇచ్చిన తర్వాత కొంత అక్కడ పార్టీ బలపడింది. అదే సమయంలో అప్పలరాజుకు పశుసంవర్థక, మత్స్య శాఖను అప్పగించడం, అందులోనూ ఆయన కొంత పనితీరును మెరుగుపర్చుకోవడంతో మరో ఏడాది పాటు కొనసాగిస్తారని అంటున్నారు.ఇక చెల్లుబోయిన వేణుగోపాల్ పరిస్థితి అంతే. ఆయన బీసీ సంక్షేమ శాక మంత్రిగా పదవి చేపట్టిన తర్వాత కొంత దూకుడు పెంచారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్ర రాజకీయాల్లోనూ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. వివాదరహితుడిగా ఆయనకు పేరుంది. అంతర్వేది లో రథం దగ్ధం అనంతరం ఘటనలో ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వేణుగోపాల్ రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారన్న పేరుంది. అందుకే ఈ ఇద్దరిని మరో ఏడాది పాటు జగన్ తన మంత్రివర్గంలో కొనసాగిస్తారన్న టాక్ విన్పిస్తుంది.

## ఆగస్టు వరకు నాకు టైమ్ ఉంది

గుంటూరు, జూలై 3, (న్యూస్ పల్స్)నలుగురు తెలుగుదేశం ఎమ్మెల్సీల పదవి కాలం పూర్తయిపోయిందని.. అసెంబ్లీ కార్యదర్శి నోటిఫికేషన్ ఇచ్చారు. ఇప్పుడు టీడీపీ ఎమ్మెల్సీలు తమ ఎమ్మెల్సీ కాలం పూర్తి కాలేదని.. న్యాయపోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా అసెంబ్లీ కార్యదర్శికి నోటీసు ఇచ్చారు. రేపో మాపో హైకోర్టులో పిటిషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు. అదెలా సాధ్యమంటే.. కరోనా కారణంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడం లేదని ప్రకటన చేసింది. ఎన్నికల కమిషన్ పేర్కొన్న ఆ ప్రకటనలో.. రిటైర్మెంట్ కు సంబంధించిన అంశం ఉంది. ప్రస్తుతం రిటైర్ కావాల్సిన ఎమ్మెల్సీలు ఆగస్టు11 వతేదీన రిటైర్ అవుతారన్న అర్థంలో ఆ నోటిఫికేషన్ ఉందని రిటైరైన టీడీపీ ఎమ్మెల్సీలు అంటున్నారు. ఆ నోటిఫికేషన్ డాక్యుమెంట్లతో సహా ప్రస్తుతం వారు అసెంబ్లీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఆయన స్పందించకపోతే కోర్టుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నలుగురు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పార్టీ లీగల్ సెల్ ఈ వ్యవహారాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. సాధారణంగా.. ఖాళీఅయ్యే ఎమ్మెల్సీ సీట్లను.. .వెంటనే భర్తీ చేస్తారు. ఖాళీగా ఉండటానికి అవకాశం లేదు. శాసనమండలి శాశ్వత సభ. అదే సమయంలో ఎన్నికల విషయంలో రాజ్యాంగపరమైన హక్కులు ఉన్న ఎన్నికల కమిషన్ కూడా ఎమ్మెల్సీ రిటైర్మెంట్ విషయంలో? కొన్ని సూచనలు చేసింది. అవి పాటించాల్సి ఉంది. సాంకేతికంగా అయితే ఇప్పటికే.. వారి పదవీ కాలం ముగిసింది. కానీ ఎన్నికల సంఘం తమ రిటైర్మెంట్ కు ఇంకా గడువు ఇచ్చిందంటూ వారు న్యాయపోరాటానికి సిద్ధపడుతున్నారు. ఎన్నికల సంఘం దృష్టికిఈ విషయం వెళ్లి.. పొరపాటు జరిగిందని సవరించుకుంటే.. ఈ టీడీపీ ఎమ్మెల్సీల ఆశలు గల్లంతయినట్లే. కాదు మళ్లీ ఎన్నికలు జరిగే వరకూ.. వాళ్ల పదవి ఉంటుందటే? కాలం కలసి వచ్చినట్లే.

## పారదర్శకంగా టీటీడీ టెండర్లు

### అదనపు ఈవో వివరణ

తిరుమల జూలై 3, (న్యూస్ పల్స్) టీటీడీ అవుట్ సోర్సింగ్ ప్రైవేట్ ఏజెన్సీ పై అదనపు ఈవో ధర్మారెడ్డి వివరించారు. టిటిడిలో భక్తులకు సౌఖర్యార్థం చాలా కార్యక్రమాలు చేపడుతున్నాం. భక్తుల కోసం తిరుపతి, అలిపిరి, కళ్యాణకట్ట, వైకుంఠం క్యూ కాంప్లెక్స్, లడ్డూ వితరణ కేంద్రం,వంటి ప్రాంతాల్లో కౌంటర్లు టిటిడి ఏర్పాటు చేసామని అన్నారు. మొత్తం 176 కౌంటర్లను టిటిడి నిడిపిస్తుంది. త్రిలోక్ ఏజెన్సీ 37 కౌంటర్లను నడిపిస్తోంది. గతం లో త్రిలోక్ ఏజెన్సీ 89 కౌంటర్లు, వివిధ బ్యాంకులు 40 కౌంటర్లు, లడ్డూ సేవకులు 18 కౌంటర్లు, 7 ఎఫ్ ఎం ఏజెన్సీ 29 కౌంటర్ లను నగదుతో నడిపాం. త్రిలోక్ సంస్థ గత సంవత్సరమే వారి సేవలు ఉపసంహరించుకుందని అన్నారు. 7ఏఫ్.ఎం ఏజెన్సీ 29 కౌంటర్ కాంట్రాక్టు సమయం పూర్తి అయింది. నగదు లావాదేవీలు ఉన్నందున ఈ కౌంటర్లు నడపలేమని బ్యాంకులు వెనక్కు వెళ్లాయి. రెండు బ్యాంకులు మాత్రమే 16 లడ్డూ కౌంటర్లు నిర్వహిస్తున్నాయి. ఆ రెండు బ్యాంకులు కూడా కౌంటర్లు నుండి తమ సేవలు వెనక్కి తీసుకున్నాయి. తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు పారదర్శకంగా టిటిడి సేవలు అందిస్తోంది. భక్తులకు మెరుగైన సౌఖర్యార్థం ఐదు సార్లు టెండర్లు పిలిస్తే ఐదవ సారి బెంగళూరుకు చెందిన కెవిఎం ఇన్ఫో అతి తక్కువ ధరకు టెండరు వేసింది. గతంలో కంటే వెయ్యి రూపాయలు తక్కువ గా11,402 కొటేషన్ వేసారు. తద్వారా 56 లక్షలు సంవత్సరానికి టిటిడికి మిగులుతోంది. టెండర్లు ఎంతో పారదర్శకంగా నిర్వహించాం. ప్రస్తుతం టిటిడిలో 165 కౌంటర్లను నిర్వహిస్తున్నాం. కౌంటర్ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని అన్నారు.లడ్డూ కౌంటర్ ల్లో పని చేసే బ్యాంక్ ఉద్యోగులు భక్తులను మోసగించే వారు. బ్యాంక్ లు వాలంటీర్ గా సేవలు అందించలేం అని స్పష్టం చేయడం తో వారి సేవలను నిలిపి వేసాం. భక్తుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా అసత్య ప్రచారం చేయద్దని అయన అన్నారు.

## చెత్త పన్నుపై బీజేపీ అందోళన

విశాఖపట్నం కరోనా కష్ట కాలంలో ఆస్తి పన్ను పెంచడం, చెత్త పన్ను విధించడం దారుణమని బీజేపీ నేతలు మండి పడ్డారు. విశాఖ జీవీఎంసీ కార్యాల యం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఆస్తి పన్ను పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో కమలనాథులు నిరసన తెలియ జేసారు.ఎమ్మెల్సీ మాధవ్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, బీజేపీ నాయకులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ కరోనా కాలంలో పన్నుల పెంపు ఏమిటి? అని ప్రశ్నించారు.

# అల్లూరి చిరస్మరణీయుడు

### బిఅల్లూరి జీవిత చరిత్ర తైలవర్ణ చిత్ర కళా ప్రదర్శన ప్రారంభించిన ఎంపి భరత్ రామ్

రాజమహేంద్రవరం జూలై 3, (న్యూస్ పల్స్) విప్లవ జ్యోతి, మహాయోధుడు అల్లూరి సీతారామ రాజు నిత్య స్మరణీయుడని రాజమహేంద్రవరం ఎంపి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. అల్లూరి 125వ జయంతి వారోత్సవాల సందర్భంగా స్థానిక దామెర్ల ఆర్టు గ్యాలరీలో ఏర్పాటు చేసిన అల్లూరి జీవిత చరిత్ర, తైలవర్ణ చిత్ర కళా ప్రదర్శనను ఎంపి భరత్ రామ్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి భరత్ రామ్ అల్లూరికి ఘన నివాళు లర్పించారు.ఎంపి, మాట్లాడుతూ ఈ చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేసిన జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం, మాదేటి రాజాజీ ఆర్ట్ అకాడమీలను అభినందించారు. రాజమహేంద్రవరం కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడింపజేసే విధంగా పాతరైలు వంతెనను రహదారి మార్గంగా అభివృద్ధి చేస్తామన్నారు. పార్లమెంటు ప్రాంగణంలో కూడా అల్లూరి విగ్రహం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. మహా యోధుడు అల్లూరి బాల్యంలో రాజమహేంద్రవరంలో గడపడం మనకు ఎంతో గర్వకారణమని, అటువంటి వారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అల్లూరి 125వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 1నుంచి 7వ తేదీ వరకూ వారోత్సవాలను ఘనంగా అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న అల్లూరి సీతారామరాజు యువజన సంఘాన్ని, మాదేటి రాజాజీ ఆర్ట్ అకాడమీలను ఎంపి భరత్ రామ్ అభినందించారు. పాత రైలు వంతెన కు అల్లూరి పేరు పరిశీలిస్తామని అన్నారు.తొలుత అల్లూరి చిత్ర పటానికి ఎంపి భరత్ రామ్, రాజమహేంద్రవరం రూరల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, పడాల వీరభద్రరావు పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కోశాధికారి బళ్లా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పుచ్చల రామకృష్ణ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వంకా నాగేశ్వరరావు, గంగరాజు, సీత, ఎబి కృష్ణ శర్మ, రాజమండ్రి వైసీపీ పార్లమెంటరీ జిల్లా అధికార ప్రతినిధి కాను బోయిన సాగర్, వైసీపీ నాయకులు పోలు విజయలక్ష్మి , మజ్జి అప్పారావు, మారిశెట్టి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో 2 వేల ఎకరాల్లో చెట్టు నరికివేత

తిరుమల, జూలై 3, (న్యూస్ పల్స్)కలియుగ వైకుంఠమైన తిరుమల గిరులు కాలంతో సంబంధం లేకుండా నిత్యం పచ్చగా కళకళలాడుతూ భక్తులకు కనువిందు చేస్తుంటాయి. ఎంత దూరం నుంచి వచ్చిన యాత్రికులైనా సరే ఆ కొండల్లో పచ్చదనాన్ని చూస్తే అలసట మరిచిపోయి గోవింద నామస్మరణ చేస్తుంటారు. అయితే తిరుమల గిరులు అంత పచ్చగా కళకళ్లాడటానికి కారణమేంటో తెలుసా.. అకేసియా అనే చెట్లు. అయితే తిరుమల కొండల్లో సుమారు 2వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న అకేసియా చెట్లను తొలగించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది.అంతటి పచ్చదనాన్ని పంచుతున్న అకేషియా చెట్లను నరికేసేందుకు టీటీడీ ఎందుకు నిర్ణయించిందన్న చర్చ మొదలైంది. అయితే దీని వెనుక బలమైన కారణమే ఉంది. అకేషియా చెట్ల వల్ల జీవవైవిధ్యంలో మార్పులు రావడంతో పాటు, చెట్ల కింద భూసాంద్రత దెబ్బతింటోందని స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు పరిశోధనలో తేలింది. చెట్ల కింద పీహెచ్ 4.5 శాతానికి చేరుకుని భూమిలో ఆమ్లాల శాతం కూడా ఎక్కువవుతోందని పరిశోధనలో గుర్తించింది. దీనికి సంబంధించి బయోడైవర్సిటీ బోర్డు నివేదిక ఇవ్వడంతో టీటీడీ ఆలోచనలో పడింది.సుమారు రెండువేల ఎకరాల్లో ఉన్న చెట్లను నరికివేయడమంటే మామూలు విషయం కాదు. కానీ అకేషియా చెట్ల వల్ల తిరుమల గిరుల్లోని వన్యప్రాణులకు కలుగుతున్న ఇబ్బందులు, జీవవైవిధ్యానికి కలుగుతున్న నష్టాన్ని గ్రహించిన టీటీడీ అధికారులు ఈ అంశాన్ని గత పాలక మండలిలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అకేషియా చెట్లను విడతల వారీగా పదేళ్ల లోపు తొలగించాలని టీటీడీ నిర్ణయించింది. ఆ చెట్ల స్థానంలో పురాణాల్లో విశేషంగా వర్ణించబడిన చెట్లను పెంచాలని ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం 15-20 రకాల మొక్కలను టీటీడీ ఎంపిక చేసే పనిలో పడింది.తుమ్మ జాతికి చెందిన అకేసియా చెట్లు దట్టమైన ముళ్లతో కూడి ఉంటాయి. ఇవి ఫాబేసి (ఈజీఎజీఇవజీవ) కుటుంబంలోని అకేసియా (ంఇజీఇతిజీ) ప్రజాతికి చెందినవి. ముళ్లతో కూడిన కొమ్మలు, నల్లని బెరడు, పసుపు రంగులో పువ్వులు కలిగి ఉంటాయి.

## బిచ్చగాళ్ళకు మూడు పూటలా పోషకాహారంపై బాంబే హైకోర్టు ఏమందంటే...?



ముంబై : నిరాశ్రయులు, బిచ్చగాళ్ళు కూడా దేశం కోసం పని చేయాలని, వారికి ప్రభుత్వం అన్నిటినీ ఇవ్వడం సాధ్యం కాదని బోంబే హైకోర్టు తెలిపింది. బ్రిజేష్ ఆర్య దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ జీఎస్ కులకర్ణి డివిజన్ బెంచ్ శనివారం ఈ వ్యాఖ్యలు చేసింది. ముంబై నగరంలోని నిరాశ్రయులు, బిచ్చగాళ్ళు, ఇతర పేదలకు రోజుకు మూడు పూటలా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని, సురక్షితమైన తాగు నీటిని అందజేయాలని, ఆశ్రయాన్ని, పరిశుభ్రమైన మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని బృహన్ముంబై నగర పాలక సంస్థ (బీఎంసీ)ని ఆదేశించాలని ఈ పిల్ కోరింది. దీనిపై బీఎంసీ స్పందిస్తూ, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమాజంలోని ఇటువంటి వర్గాలవారికి ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్నట్లు కోర్టుకు తెలిపింది. ఈ వర్గాల్లోని మహిళలకు శానిటరీ నాప్‌కిన్స్‌ను అందజేస్తున్నట్లు వివరించింది. బీఎంసీ ఇచ్చిన సమాచారంతో హైకోర్టు సంతృప్తి చెందింది. నిరాశ్రయులు కూడా దేశం కోసం పని చేయాలని తెలిపింది. ప్రతివారూ పని చేస్తున్నారని, ప్రతిదాన్నీ రాజ్యం అందజేయడం సాధ్యం కాదని తెలిపింది. సమాజంలో ఈ వర్గం జనాభాను మీరు (పిటిషనర్) పెంచుతున్నారని వ్యాఖ్యానించింది. పిటిషన్‌లో పేర్కొన్నవాటినన్నటినీ మంజూరు చేయడమంటే, పని చేయకండని ప్రజలకు చెప్పడమే అవుతుందని వ్యాఖ్యానించింది.నిరాశ్రయులు బహిరంగ మరుగుదొడ్లను ఉచితంగా ఉపయోగించుకోవడానికి అవకాశం కల్పించడంపై పరిశీలించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి తెలిపింది.

## బ్యాంక్ ఆఫీసర్ లైంగిక దాడులు

నెల్లూరు, జూలై 3, (న్యూస్ పల్స్)ఎన్ని చట్టాలు వచ్చినా, ఎంతమందికి శిక్షలు పడినా కామాంధుల్లో మార్పురావడం లేదు. ఆడది కనిపిస్తే చాలు కామపిశాచుల్లా మారి వేధింపులకు పాల్పడుతున్నారు. కొందరు తమకు లొంగకపోతే ప్రాణాలు తీసేందుకు కూడా వెనుకాడటం లేదు. తాజాగా నెల్లూరు జిల్లా పొదలకూరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రాసలీలలు వెలుగులోకి వచ్చాయి. బ్యాంకులో పనిచేసే మహిళా ఉద్యోగినులతో పాటు లోన్ల కోసం వచ్చే మహిళలను ఆ మేనేజర్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న విషయం తాజాగా కలకలం రేపుతోందినెల్లూరు జిల్లా పొదలకూరు ఎస్‌బీఐ బ్రాంచిలో నగేష్ అనే వ్యక్తి మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. అక్కడి పనిచేసే మహిళలను కామంతో చూసే ఆ కీచక మేనేజర్ తన కోరిక తీర్చాలంటూ వేధింపులకు పాల్పడుతున్నాడు. గతంలో అతడి బాధలు భరించలేక కొందరు వేరే బ్రాంచికి బదిలీ చేయించుకుని వెళ్లిపోయారు. దీంతో కొత్తగా అక్కడికి వచ్చినవారిని అతడు వదలకుండా వేధింపులకు పాల్పడుతున్నాడు. దీంతో అక్కడి మహిళా ఉద్యోగినులు మేనేజర్ క్యాబిన్‌కు వెళ్లాలంటేనే వణికిపోతున్నారు.అతడి కామలీలలు బ్యాంకు సిబ్బందితోటే ఆగిపోలేదు. రుణాల కోసం బ్యాంకుకు వచ్చే మహిళలపైనా అతడు కన్నేస్తాడు. కాస్త అందంగా ఉన్నా, లోన్ అత్యవసరంగా ఉన్న మహిళలను మాయమాటలతో తన దారికి తెచ్చుకునే ప్రయత్నాలు చేస్తాడు. తన కోరిక తీరిస్తే లోన్ మంజూరు చేయిస్తానని, ఒప్పుకోకపోతే వేరే బ్యాంకులో కూడా లోన్ దొరక్కుంగా చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతుంటాడు. ఈ విధంగా చాలమంది మహిళను తన క్యాబిన్‌లోకి రప్పించుకుని వారి శరీర భాగాలు తాకడం,

అసభ్య చేష్టలకు పాల్పడుతున్నాడు. ఈ విషయం బయటికి చెబితే తమ పరువే పోతుందని చాలామంది బాధిత మహిళలు మిన్నకుండిపోయారుఅయితే పాపం ఎప్పటికైనా పండకపోదు కగా... ఈ కోవలోనే తన క్యాబిన్‌లో ఓ మహిళల శరీర భాగాలను తాకుతూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న నగేష్ బాగోతం మొత్తం బ్యాంకులోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయింది. ఈ వీడియో బయటకు రావడంతో ఈ కామాంధుడి బాగోతం బయటపడింది. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో పోలీసులు విచారణ చేస్తున్నారు. అయితే నగేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అతడిపై విచారణ చేపట్టి కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వైసీపీ ఎమ్మెల్యేకు వార్నింగ్

కడప, జూలై 3, (న్యూస్ పల్స్)కడప జిల్లా వైసీపీ నేత, ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపికైన ఆర్.రమేష్ యాదవ్‌కి బెదిరింపు కాల్స్ రావడం జిల్లాలో కలకలం రేపింది. గతంలో హత్యకు గురైన టీడీపీ బీసీ నేత నంద సుబ్బయ్యను చంపినట్టే నిన్ను కూడా చంపేస్తామంటూ ఆగంతకులు బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ప్రొద్దుటూరు వదిలి వెళ్లిపోవాలని.. లేకుంటే చంపేస్తామంటూ బెదిరించినట్లు సమాచారం. అర్ధరాత్రి వేళ వరుసగా ఫోన్లు చేసి బెదిరింపులకు దిగడంతో రమేష్ యాదవ్ పోలీసులను ఆశ్రయించారు.ప్రొద్దుటూరు డీఎస్పీ ప్రసాదరావుకి ఫిర్యాదు చేయడంతో పాటు సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. గత నెల 25 వ తేదీ అర్ధరాత్రి ఇంటర్నెట్ నంబర్ నుంచి రమేష్ యాదవ్‌కి రెండు సార్లు ఫోన్ వచ్చింది. మరుసటి రోజు అర్ధరాత్రి కూడా ఆగంతకులు ఫోన్ చేసి ఎమ్మెల్సీని చంపేస్తామని బెదిరించారు. తనను చంపేస్తానంటూ బెదిరింపులకు దిగుతున్నారని రమేష్ యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగారు.ఎమ్మెల్సీకి ఇంటర్నెట్ ఫోన్ కాల్స్ రావడంతో పోలీసులు ఇన్ కాగ్నిజబుల్ నేరం కింద కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గతేడాది డిసెంబర్ 29న టీడీపీ నేత, బీసీ నాయకుడు నందం సుబ్బయ్య దారుణ హత్యకు గురయ్యాడు. ప్రభుత్వం పంపిణీ చేయనున్న ఇళ్ల స్థలాల వద్ద సుబ్బయ్యను వేటకొడవళ్లతో నరికి చంపేశారు. అదే ఘటనను గుర్తు చేస్తూ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌ని బెదిరించడం చర్చనీయాంశంగా మారింది.

## పేదల సొంతింటి కల నేరవేర్చడమే జగనన్న ధ్యేయం

### ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి వెల్లడి

ఎమ్మిగనూరు జూలై 3, (న్యూస్ పల్స్) రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి సొంతింటి ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంతింటి కలను సాకారం చేస్తున్నారని ఎమ్మిగనూరు శాసన సభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కలుగట్ల గ్రామంలో నవరత్నాల- పేదలందరికీ కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీలకు భూమి పూజ చేసారు. ఇళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్ర సమయంలో నిలువ నీడలేని ఎంతో మంది పేదల కష్టాలను కళ్లారా చూసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే అర్హత ఉన్న ప్రతి పేదవాడికీ సొంతిల్లు నిర్మించి ఇచ్చేందుకు పూనుకున్నారని కొనియాడారు. జగనన్న కాలనీలో ఏకంగా ఊర్లే నిర్మిస్తున్న జగనన్న ప్రభుత్వం. అభివృద్ధి, సంక్షేమం తో ముందుకు పోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ బంగారమ్మ, , తహశీల్దార్ జయన్న, హౌసింగ్ డిఈ సంజీయ్ రాయుడు, స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, రూరల్ ఎస్సై సునీల్ కుమార్, కలుగట్ల సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు రఘుకుమార్ రెడ్డి, అబ్రహం, ధర్మాకారి నాగేశ్వరరావు, సయ్యద్ చాంద్, రాజారెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు అన్యాయం చేస్తే ఊరుకోం

### అడుగడుగునా ప్రతిఘటిస్తాం అఖిలపక్ష నేతలు

రాజమండ్రి జూలై 3, (న్యూస్ పల్స్)తూర్పు గోదావరి జిల్లా, ఎటపాక మండలంలో, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన అఖిలపక్ష నాయకులు పోలవరం ముంపు మండలాల్లో పర్యటిస్తూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన శుక్రవారం రాత్రి తోటపల్లి ఆదిత్య స్కూల్ ఆవరణలో ఎటపాక మండలానికి సంబంధించిన ముంపు రైతులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ పర్యటన లో నాయకులు మాట్లాడుతూ పోలవరం నిర్మాణానికి తాము వ్యతిరేఖం కాదు అని నిర్వాసితులకు న్యాయం చేసాక మాత్రమే ప్రాజెక్టు నిర్మాణం చెయ్యాలని లేని పక్షంలో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ నెల 5న విజయవాడ నడి బొడ్డున నిర్వాసితుల సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలతో కలిసి దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించి, నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తాము అని అఖిలపక్ష నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు , సీపీఎం రాష్ట్ర కార్యదర్శి టి. మధు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ,అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంతల. రాజేశ్వరి,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు పొదెం.వీరయ్య ,జాతీయ ఆదివాసీ అఖిలపక్ష సంఘం(ఏంఅ)కన్వీనర్ ,మాజీ ఎమ్మెల్యే చందా. లింగయ్య , ఆంధ్రప్రదేశ్ విభజన హామీల సాధన సమితి నాయకులు చలసాని. శ్రీనివాసరావు , న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కె రంగారెడ్డి , మండల అఖిలపక్ష నాయకులు కందుకూరి స్వర్ణ , ముప్ప శ్రీనివాస్ , మర్లపాటి నాగేశ్వరావు , కానూరి బుల్లబ్బాయి , దుద్దుకూరి హరినాథ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సి ప్రాంతం లో1/70 యాక్ట్ ను సవరించాలి

### ప్రభుత్వానికి ఎన్ఎన్హెచ్ఆర్ఎఫ్ డిజిసిఇఓ విజయ మోహన్ రావు విజ్ఞప్తి

ఏలూరు జూలై 3 ఏజెన్సీ ప్రాంతం లో దుర్బలజీవితాన్ని గడుపుతున్న ఫాస్టర్ లను ప్రభుత్వం ఆదుకోవాలని,అందుకు గాను ప్రభుత్వం ఏజెన్సి ప్రాంతం లో1/70 యాక్ట్ ను సవరించాలని నేషనల్ నిమ్బాల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ డిజిసిఇఓ డాక్టర్ సిహెచ్ .విజయ మోహన్ రావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.పచ్చిమ గోదావరి జిల్లా ఉప్పేరు లో కుక్కునూరు, ఉప్పేరు మండలాలకు చెందిన ఫాస్టర్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విజయ మోహన్ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫాస్టర్ లకు నెలకు రు.5000 లు గౌరవవేతనం ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ఫాస్టర్ ల సంఘాల తరపున ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి వేతనం పొందడానికి ప్రభుత్వం కొన్ని నిబందలలు విదిన్చినట్లు పేర్కొన్నారు.కరోనా, లాక్ డౌన్ల మూలంగా 2019 నుండి అనేక చర్చిలు మూసివేయబడ్డాయని, దీనితో చాల మంది ఫాస్టర్ లు కుటుంబాలను పోషించుకోవడం కష్ట తరమైనదని పేర్కొన్నారు. ప్రభుత్వం విదించిన షరతుల మూలంగా అనేక మంది ఫాస్టర్ లు గౌరవవేతనం పొందలేకపోతున్నారని విజయ మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేసారు.కావున ప్రభుత్వం మానవతా దృక్పదం తో ఆలోచించి ఏజెన్సి ప్రాంతంలో 1/70 నిబందనలు తొలిగించాలని ,అందుకు సంబంధించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేయాలని ముఖ్య మంత్రికి విజయ మోహన్ రావు విజ్ఞప్తి చేసారు.

## పీలేరులో 400 కోట్ల భూ కుంభకోణం

తిరుపతి, జూలై 3, (న్యూస్ పల్స్)చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో రూ.400కోట్ల విలువైన భూ కుంభకోణం జరిగిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సోదరుడు, టీడీపీ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. గ్రామాల్లో జాతీయ రహదారికి ఆనుకున్న ఉన్న భూములను జిల్లాకు చెందిన మంత్రి, ఓ ఎంపీ అండతో వైసీపీ నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. స్థానిక వైసీపీ నేతలు ప్రభుత్వ భూములకు లేఔట్లు వేసి అక్రమంగా విక్రయించి కోట్ల రూపాయలు దండుకుంటున్నారని కిశోర్‌కుమార్‌రెడ్డి ఆరోపణలు గుప్పించారు.క్రమంలోనే ఆక్రమణలకు సంబంధించిన ఊరు, సర్వే నెంబర్ల వివరాలను శనివారం ఆయన మీడియాకు వివరించారు. చిత్తూరు జిల్లాలో భూ అక్రమాలపై సర్వే నెంబర్లు త్వరలో బయటపెడతామని పేర్కొన్నారు. ఈ భూ కుంభకోణంపై న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన భూములు చెల్లవని కోర్టు తీర్పిస్తే ప్రజలు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కిశోర్ ఆరోపించారు.

# డివిజన్ పరిధిలో లబ్ధిదారులు ఉత్సాహంతో పాల్గొంటున్నారు

**పేదవాడు సొంతింటి కళకు పునాదులు వేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

నంద్యాల జులై 3 ( విభారె) నంద్యాల రెవెన్యూ డివిజన్లో పండగ వాతావరణంలో నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు మెగా గ్రౌండింగ్ మేళ జరిగిందని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శనివారం నంద్యాల సబ్ కలెక్టర్ కార్యాలయంలో చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు మెగా గ్రౌండింగ్ మేళ రెండోవరోజు శనివారంనాడు నంద్యాల పరిధిలో అట్టహాసంగా జరిగిందని అన్నారు . ఈ సందర్భంగా ఇళ్లకు అవసరమయ్యే సిమెంట్,ఇసుక,స్టీల్ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నారని తెలిపారు. ఇసుక కొరత ఏర్పడితే ఇతర జిల్లాల నుండి అనంతపురం, కడప, నెల్లూరు జిల్లాల నుండి తెప్పించడం జరుగుతుందన్నారు. వీటిపై ఎటువంటి అపోహలు వద్దు అన్నారు, రాబోయే కాలంలో ఈ కాలనీ లే పెద్ద టౌన్ గా మారుతుందన్నారు. ఈ కాలనీలో లో రోడ్లు, త్రాగునీరు కుళాయి సదుపాయం, మరియు విద్యుత్, డ్రైనేజీ కాలువలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఈ కాలనీలలో వస్తాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా విడతలవారీగా నగదు అమౌంటు నేరుగా లబ్ధిదారుల అకౌంట్లో నే పడుతుందన్నారు.నంద్యాల రెవెన్యూ డివిజన్లోలో లబ్ధిదారులు ఉత్సాహంతో పాల్గొంటున్నారని అనుకున్నదానికంటే ఎక్కువ శాతం గ్రౌండ్ అవుతున్నాయని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జూలై 6న రావణ సంహారం సర్గల పారాయణం

**- అదనపు ఈవో**

తిరుమల,జులై 3 ( విభారె) కరోనా వైరస్ నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని వసంత మండపంలో రామాయణంలోని యుద్ధకాండ పారాయణంలో భాగంగా జూలై 6వ తేదీన రావణ సంహారం సర్గల పారాయణం చేయనున్నట్లు టిటిడి అదనపు ఈవో ఏ.వి.ధర్మరెడ్డి తెలిపారు. తిరుమలలోని వసంత మండపంలో శనివారం ఉదయం ఆయన అధికారులు, పండితులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ వసంత మండపంలో జూన్ 11న ప్రారంభమైన రామాయణంలోని యుద్ధకాండ పారాయణంకు ప్రపంచ వ్యాప్తంగా భక్తుల నుండి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఇందులో భాగంగా జూలై 6న రావణ సంహారం సర్గల పారాయణం సందర్భంగా ఎస్వీబీసీ ప్రసారంలో ప్రత్యేక గ్రాఫిక్స్, వసంత మండపంలో అశోకవనంను తలపించే సెట్టింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. యుద్ధకాండ 109 నుండి 114 వరకు ఉన్న 270 శ్లోకాలను పారాయణం చేస్తారని చెప్పారు. ఇందులో 111వ సర్గ 14వ శ్లోకంలో శ్రీ రామచంద్రమూర్తి రావణునిపై బాణం ఎక్కు పెట్టడంతో ప్రారంభమై, 19వ శ్లోకంలో వధించడంతో పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక హారతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. రామణ సంహారంపై శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులవారు రచించిన కీర్తనలను అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపిస్తారని వివరించారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ఈ కార్యక్రమాన్నిఉదయం 8.30 గంటల నుండి ప్రత్యక్ష ప్రసారం చేస్తుందని తెలిపారు. ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా శ్రీవారి భక్తులు తమ ఇళ్లలోనే ఈ పారాయణంలో పాల్గొని హారతులు ఇచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# ఆర్బికే లో 50 శాతం సబ్సిడీ ధరలతో పురుగుల మందులు

తుగ్గలిజులై 3 ( విభారె) మండల కేంద్రమైన తుగ్గలిలోని రైతు భరోసా కేంద్రం వద్ద 50 శాతం సబ్సిడీ ధరలతో ప్రభుత్వం పురుగు మందులను పంపిణీ చేస్తుందని వ్యవసాయ విస్తరణ అధికారి రంగన్న తెలియజేశారు.శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తుగ్గలి గ్రామానికి సంబంధించి 100 కేజీల అసిపెట్ మరియు 635 కేజీల బెంజోయేట్ మందులు ఆర్.బి.కే కు చేరుకున్నాయని తెలియజేశారు. ఈ మందులను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా 50 శాతం సబ్సిడీతో రైతులకు అందజేస్తుందని ఆయన తెలియజేశారు. కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వచ్చి రైతు భరోసా కేంద్రంలో 50 శాతం డబ్బులు చెల్లించి పురుగు మందులను తీసుకోవాలని ఆయన తెలియజేశారు.శనివారం రోజున తుగ్గలి లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సబ్సిడీ పురుగుల మందులను అందజేశారు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి చైతన్య,ఎంపీఈఓ స్రవంతి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**. గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి**

నెల్లూరు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సి,ఎస్టీ ల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు వెల్లడించారు. నెల్లూరు లోని జిల్లా జడ్పీ కార్యాలయంలో ఉన్న తిక్కన భవనం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వ అధికారులతో కలిసి పి ఐ ఓ చట్టంపై జిల్లా స్థాయి ఎస్సి, ఎస్టి అట్రాసిటీ అండ్ విజిలెన్స్ కమిటీ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశంలో జరిగింది.ఈసమావేశంలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు పాల్గున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో ప్రధానంగా బడుగు బలహీనవర్గాలకు ఎస్సీ ఎస్టీ లకు జరిగే ప్రయోజనాలను గురించి సమావేశంలో అవగాహన కల్పించారు.ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు గురించి ఈ సమావేశంలో చర్చించడం విశేషం. ప్రభుత్వ సేవలు సకాలంలో అందుతున్నాయా లేదా ఒకవేళ అట్రాసిటీ కేసు కింద ఏదైనా కేస్ ఫైల్ అయితే వారి మీద తగు సీరియస్ గా తగు చర్యలు తీసుకోవాలని అని పోలీసు లకు సూచించారు.అదేవిధంగా గూడూరు నియోజకవర్గం ప్రజలకి ఎప్పుడు అందుబాటులో వుంటూ, నిత్యం తన సేవలు ప్రజలకే అంకితం అని పలికిన ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికార యంత్రాంగం, ఎస్సీ, ఎస్టీ సెల్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇవి ఇమ్యూనిటీని దెబ్బతీస్తాయట!



కరోనా వచ్చాక అందరిలో ఆరోగ్య స్పృహ పెరిగింది. వైరస్ బారిన పడకూడదని రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. జీవనశైలితో పాటు ఆహారపుటలవాట్లలోనూ మార్పులు చేసుకుంటున్నాం. అయితే ఈ క్రమంలో మనం రోజూ తీసుకునే కొన్ని పదార్థాలు ఇమ్యూనిటీని పెంచడానికి బదులు తగ్గిస్తాయని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. తద్వారా మనకు తెలియకుండానే వివిధ రకాల అనారోగ్యాలు మనపై దాడిచేసే ప్రమాదం ఉందంటున్నారు. కాబట్టి అలాంటి పదార్థాల్ని ఎంత తగ్గిస్తే అంత మంచిదంటున్నారు. ఇంతకీ అవేంటంటే..! కరోనా వచ్చాక అందరిలో ఆరోగ్య స్పృహ పెరిగింది. వైరస్ బారిన పడకూడదని రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. జీవనశైలితో పాటు ఆహారపుటలవాట్లలోనూ మార్పులు చేసుకుంటున్నాం. అయితే ఈ క్రమంలో మనం రోజూ తీసుకునే కొన్ని పదార్థాలు ఇమ్యూనిటీని పెంచడానికి బదులు తగ్గిస్తాయని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.తద్వారా మనకు తెలియకుండానే వివిధ రకాల అనారోగ్యాలు మనపై దాడిచేసే ప్రమాదం ఉందంటున్నారు. కాబట్టి అలాంటి పదార్థాల్ని ఎంత తగ్గిస్తే అంత మంచిదంటున్నారు. ఇంతకీ అవేంటంటే..! చక్కెర మితంగా!చక్కెర మితంగా! చక్కెర మితంగా! ఇమ్యూనిటీని తగ్గించే పదార్థాల్లో ఇది ముందుంటుంది. అయితే మనసును తృప్తి పరచుకోవడం కోసం ఎప్పుడో ఒకసారి మితంగా తింటే పర్లేదు..కానీ మోతాదు మించితే మాత్రం దీర్ఘకాలిక అనారోగ్యాలు తప్పవంటున్నారు నిపుణులు. ఉదాహరణకు.. చక్కెర అధికంగా ఉండే పదార్థాలను తరచూ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. ఫలితంగా శరీరంలో ట్యూమర్ నెక్రోసిస్ ఫ్యాక్టర్-ఆల్ఫా, సి-రియాక్టివ్ ప్రొటీన్, ఇంటర్ల్యూకిన్-6 లాంటి ఇన్ఫ్లమేటరీ ప్రొటీన్లు తయారవుతాయి.ఇవి రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. అంతేకాదు.. రక్తంలో చక్కెర స్థాయులు పెరగడం వల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా క్షీణిస్తుంది. దీని ప్రభావం జీవక్రియల పనితీరుపై పడుతుంది.ఇమ్యూనిటీ తగ్గిపోవడానికి ఇదీ ఓ కారణమేనట! ఉప్పు ఎక్కువైతే..! ఉప్పు ఎక్కువైతే..! ఉప్పు ఎక్కువైతే..!ఎన్ని మసాలాలు దట్టించినా ఉప్పులేని కూరలు, వంటకాలు నాలుకకు అంటవంటారు. మన వంటగదిలో ఉప్పుకున్న ప్రాధాన్యం అటువంటిది మరి! అయితే ఉప్పును తగినంత వాడితే ఎన్ని లాభాలున్నాయో.. అతిగా వాడితే అన్నే నష్టాలున్నాయంటున్నారు నిపుణులు.ఉప్పును అధికంగా తీసుకోవడం వల్ల వివిధ అనారోగ్యాల బారిన పడి ఏటా ప్రపంచవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ముఖ్యంగా ఉప్పు ఎక్కువగా దట్టించి తయారుచేసే చిప్స్, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్స్, జంక్‌ఫుడ్స్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల థైరాయిడ్, పేగుల్లో ఇన్ఫెక్షన్/వాపు.. వంటి సమస్యలొస్తాయట! కాబట్టి దీన్ని ఎంత అవసరమో అంతే తీసుకోవడం మంచిది.వీటికి 'నో' చెప్పాల్సిందే! వీటికి 'నో' చెప్పాల్సిందే! వీటికి 'నో' చెప్పాల్సిందే! ఫ్రెంచ్ ఫ్రైస్, పొటాటో చిప్స్, ఫ్రైడ్ చికెన్, ఫ్రైడ్ ఫిష్..అధిక ఉష్ణోగ్రతల వద్ద తయారుచేసిన వంటకాలు, మసాలాలు దట్టించిన పదార్థాలను తీసుకోవడం వల్ల నాలుకకు రుచి తప్ప ఎలాంటి ప్రయోజనముండదంటున్నారు నిపుణులు. అంతేకాదు వీటిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు, కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెబుతున్నారు. ఫలితంగా రోగనిరోధక శక్తి క్షీణించి.. లేనిపోని అనారోగ్యాలు చుట్టుముడతాయట!కాబట్టి వీటిని ఎప్పుడో ఒకసారి అది కూడా ఇంట్లో శుభ్రమైన వాతావరణంలో తయారుచేసుకొని తినడం మంచిదంటున్నారు. కెఫీన్‌తో ముప్పే! కెఫీన్‌తో ముప్పే! కెఫీన్‌తో ముప్పే!కాఫీ, టీలలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు కెఫీన్ అధికంగా ఉంటుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే మాత్రం రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం తప్పదంటున్నారు నిపుణులు. వీటితో పాటు శీతల పానీయాలు, శక్తినిచ్చే పానీయాలు (ఎనర్జీ డ్రింక్స్) కూడా దూరం పెట్టమంటున్నారు. వీటిలోనూ కెఫీన్, చక్కెర, ఆర్టిఫీషియల్ స్వీట్‌నర్స్ ఎక్కువగా ఉంటాయి.ఇవి కూడా ఇమ్యూనిటీని దెబ్బతీస్తాయి. అందుకే కాఫీ/టీ వంటివి తాగకుండా ఉండలేని వారు రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు చాలంటున్నారు. 'ఒమేగా-6'కి బదులుగా! 'ఒమేగా-6'కి బదులుగా!'ఒమేగా-6'కి బదులుగా! సన్‌ఫ్లవర్, మొక్కజొన్న, సోయాబీన్.. వంటి నూనెల్లో ఒమేగా-6 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ప్రొ-ఇన్ఫ్లమేటరీ ప్రొటీన్లు తయారవుతాయి.ఇవి రోగనిరోధక వ్యవస్థను బలహీన పరుస్తాయి. అందుకే వీటికి బదులుగా ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే చేపలు, నట్స్, గింజలు.. వంటివి తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీని పెంచుకోవచ్చంటున్నారు నిపుణులు.

# అప్పటివరకు దెబ్బ తగిలినట్లు యాక్టింగ్; గోల్ కొట్టగానే

యూరోకప్ 2020 చివరి అంకానికి చేరుకుంటున్న తరుణంలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. శుక్రవారం ఇటలీ, బెల్జియం మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఇటలీ జట్టు (స్ట్రైకర్ సిరో ఇమ్మొబైల్ చేసిన పని అభిమానులను ఆశ్చర్యం కలిగించింది. ఆట 31వ నిమిషంలో ఇమ్మొబైల్ తనకు బంతిని పాస్ చేయాలని మిడ్ ఫీల్డర్‌కు సైన్ ఇచ్చాడు. బంతి తన వద్దకు చేరడంతో ఇమ్మొబైల్ గోల్ కొట్టేందుకు యత్నించాడు.ఈ నేపథ్యంలో బెల్జియం డిఫెండర్ బంతిని తన్నే ప్రయత్నంలో ఇమ్మొబైల్ కాలికి తగిలింది. దాంతో అతను కింద పడిపోయి నొప్పితో విలవిలలాడాడు. అయితే ఉద్దేశపూర్వకంగా ఇది జరగకపోవడంతో మ్యాచ్ రిఫరీ దీన్ని పట్టించుకోలేదు. అయితే ఆ వెంటనే ఇటలీ మిడ్‌ఫీల్డర్ నికోలో బారెల్లా గోల్‌తో మెరిశాడు. దీంతో హాఫ్‌టైమ్ ముగిసేలోపే ఇటలీ భోణీ కొట్టడంతో ఆటగాళ్లంతా సంబరాల్లో మునిగిపోయారు. అప్పటివరకు నొప్పితో విలవిలలాడుతున్నట్లు కనిపించిన ఇమ్మొబైల్ పైకిలేచి చిరునవ్వుతో జట్టు దగ్గరికి చేరుకొని చీర్ చెప్పాడు. ఇదంతా చూసిన అభిమానులు ఇమ్మొబైల్ చేసిన పనికి నోరెళ్లబెట్టారు. c ఏం యాక్టింగ్‌రా బాబు.. నువ్వు ఇక్కడ ఉండాల్సింది కాదుc అని కామెంట్ చేశారు.

# రోజుకు ఎన్ని సిగరెట్లు తాగుతావు ప్రశ్నకు రష్మిక ఇంట్రెస్టింగ్ ఆన్సర్



సెలబ్రెటీలు సోషల్ మీడియాలో రకరకాల ప్రశ్నలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా లైవ్ చాట్ కు వచ్చిన సమయంలో తిక్క ప్రశ్నలు ఎన్నో వారు చవి చూడాల్సి వస్తుంది. ఆ సమయంలో కొందరు సెలబ్రెటీలు ఆ ప్రశ్నలను స్కిప్ చేస్తే కొందరు మాత్రం వాటికి గట్టి సమాధానం ఇస్తారు.. కొందరు మాత్రం వాటికి తమదైన శైలిలో ఫన్నీ ఆన్సర్ లు ఇచ్చి ప్రశ్నించిన వారికి షాక్ ఇస్తారు. రష్మిక షూటింగ్ లు లేని కారణంగా ఈమద్య వరుసగా సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. ఈమె లైవ్ చాట్ లో అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ వస్తోంది.ఇటీవల ఒక చిట్ చాట్ లో ఒక నెటిజన్ రష్మిక రోజుకు ఎన్ని సిగరెట్లు తాగుతుంది అంటూ ప్రశ్నించాడు. సెలబ్రెటీలు సిగరెట్లు తాగే అలవాటును కలిగి ఉంటారు. మరి రష్మికకు ఆ అలవాటు ఉందా తెలుసుకోవాలని అతడి ఉద్దేశ్యం కావచ్చు. కొందరు సెలబ్రెటీలు ఆ విషయాన్ని పట్టించుకోకుండా ప్రశ్నను స్కిప్ చేస్తారు. కాని రష్మిక మాత్రం ఆ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. సింపుల్ గా తాను ఎప్పుడు కూడా స్మోక్ చేయలేదు అని క్లారిటీ ఇచ్చింది. అంతే కాకుండా తన చుట్టు ఉన్న వారు స్మోక్ చేసినా కూడా తనకు నచ్చదని.. ఎవరు స్మోక్ చేయకుండా చూసుకుంటాను అంటూ చెప్పుకొచ్చింది. స్మోకింగ్ ప్రశ్నకు రష్మిక సమాధానంను అంతా అభినందిస్తున్నారు.ప్రస్తుతం రష్మిక టాలీవుడ్ లో టాప్ స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. పుష్ప సినిమా తో పాటు తెలుగు లో పలు సినిమా లు చేస్తున్న రష్మిక మరో వైపు తమిళం మరియు హిందీ సినిమాల్లో కూడా వరుసగా సినిమాలు చేస్తోంది. ఇక తన సొంత భాష కన్నడం లో కూడా సినిమాలు చేస్తూనే ఉంది. సౌత్ లో టాప్ పారితోషికంను తీసుకుంటున్న హీరోయిన్స్ లో ఒక హీరోయిన్ గా రష్మిక నిలిచింది. హిందీలో వరుసగా సినిమాలు వచ్చినా కూడా సౌత్ లో సినిమాలు కంటిన్యూ చేస్తానంటూ చెప్పుకొచ్చింది.

# మేల్ డామినేషన్ ని ఒప్పుకోని తాప్సీ



సినీపరిశ్రమలు మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీలుగానే ఇప్పటికీ మనుగడ సాగిస్తున్నాయి. హీరోలు దర్శకులే ఇక్కడ రాజ్యమేలుతుంటారు. నిర్మాతను ఫైనాన్షియర్ ని చేశారు. ఇక కథానాయికల పరిస్థితి చెప్పాల్సిందేముంది? నాయికల గౌరవ మర్యాదలు సహా పారితోషికాల విషయంలోనూ బోలెడన్ని విమర్శలున్నాయి.ఈ పరిస్థితిపై నేరుగానే కౌంటర్లు వేస్తారు తాప్సీ పన్ను. తాజాగా బాలీవుడ్ సీనియర్ నటి కరీనా కపూర్ ని సమర్థిస్తూ తాప్సీ మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీని వ్యతిరేకించడం హాట్ టాపిక్ గా మారింది. ఓ బాలీవుడ్ చిత్రంలో సీత పాత్రను పోషించడానికి 12 కోట్ల పారితోషికం డిమాండ్ చేసిన కరీన్ కపూర్ అప్పట్లో పరిశ్రమకు షాక్ ఇచ్చారు.పారితోషికం విషయంలో కరీనాకు తాప్సీ మద్దతుగా నిలిచింది. కరీనా మన దేశంలో సూపర్ స్టార్ లలో ఒకరు. తన విలువైన సమయం కేటాయించినందుకు కొంత జీతం అడగడం ఆమె పని..! అంటూ సమర్థించారు తాప్సీ.ఒక మగ నటుడు తన ఫీజును పెంచినప్పుడు ఎవరికీ ఎటువంటి సమస్య లేదు.. అభ్యంతరాలు లేవు.. కానీ ఒక హీరోయిన్ అలా చేసేటప్పుడు ఎందుకు అంత రచ్చ చేస్తారు? అనేది నాకు అర్థం కావడం లేదు.. అని తాప్సీ వ్యాఖ్యానించారు. తాప్సీ తదుపరి హసీనా దిల్ రుబా అనే చిత్రంలో కనిపించనుంది. పలు నాయికా ప్రధాన చిత్రాలకు.. బయోపిక్ లకు తాప్సీ సంతకాలు చేసిన సంగతి తెలిసిందే.




# అవికా 'పాప్‌కార్న్'

కథానాయిక అవికాగోర్ నిర్మాతగానూ మారింది. అవికా స్క్రీన్ క్రియేషన్స్ పేరుతో ఏర్పాటైన ఆమె నిర్మాణ సంస్థ... ఆచార్య క్రియేషన్స్‌తో కలిసి ప్రస్తుతం ఓ చిత్రాన్ని రూపొందిస్తోంది. సాయిరోనక్ కథానాయకుడు. మురళీ నాగశ్రీనివాస్ గంధం దర్శకత్వం వహిస్తున్నారు. మదుపల్లి భోగేంద్రగుప్తా నిర్మాత. అవికాగోర్, ఎం.ఎస్.చలపతిరాజు సహనిర్మాతలు. ఈ చిత్రానికి 'పాప్‌కార్న్' అనే పేరుని ఖరారు చేశారు. బుధవారం అవికా పుట్టినరోజు. ఈ సందర్భంగా పేరుని ప్రకటించడంతోపాటు, మోషన్ పోస్టర్‌ని విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ "మెలోడ్రామా జానర్‌లో తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఒకరిపై మరొకరికి విపరీతమైన ద్వేషం ఉన్న ఓ అమ్మాయి, ఓ అబ్బాయి తప్పించుకోవడానికి వీల్లేని పరిస్థితుల్లో చిక్కుకుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ప్రమాదరకమైన పరిస్థితుల్లో వాళ్లు ఏం చేశారనేది తెరపైనే చూడాలి" అన్నారు. నిర్మాత భోగేంద్రగుప్తా మదుపల్లి మాట్లాడుతూ "సరికొత్త కథ, కథనాలతో రూపొందుతున్న చిత్రమిది. అవికా నిర్మాణ భాగస్వామ్యంలో సినిమా చేస్తుండడం సంతోషంగా ఉంది" అన్నారు.ఈ చిత్రానికి సంగీతం: శ్రవణ్ భరద్వాజ్. డ్రన్ అమ్మాయిగా... : అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న మరో సినిమాకి సంబంధించిన ప్రచార చిత్రం కూడా బుధవారం విడుదలైంది. శ్రీధర్ సీపాన దర్శకత్వం వహిస్తున్న ఆ చిత్రంలో కల్యాణ్‌దేవ్ కథానాయకుడు. టి.జి.విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల, అభిషేక్ అగర్వాల్ నిర్మాతలు. ప్రచార చిత్రంలో మోడ్రన్ అమ్మాయిగా అవికా సందడి చేసింది.



అవికాగోర్, సాయిరోనక్

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190